ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -186 | పేజీలు - 10 | వెల - 03/- | మంగళవారం14 అక్టోబర్ 2025

# భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని

## సిఆర్‌డిఎ కార్యాలయ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

**ప్రపంచంలోనే అద్భుత నగరిగా అమరావతి**

**రాజధాని రైతుల త్యాగాన్ని మరువలేం**

**వారు పడ్డ కష్టాలన్నీ గుర్తున్నాయి**

**వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత మాదే**




అమరావతి, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యద్భుత నరగంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉంటుందో కానీ, మన రాజధాని అమరావతి అంతకుమించి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది కేవలం రాజధాని మాత్రమే కాదని, మనభవిష్యత్ ఆశలకు తార్కాణంగా ఉంటుందన్నారు. అలాగే రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. భూములు ఇచ్చిన రైతుల అవస్థలు చూశానని.. రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. మిగతా 2లో...

# ప్రధాని మోడీతో చంద్రబాబుభేటీ

## ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం



న్యూఢిల్లీ,, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించారు. ప్రజాసేవలో 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# జోగి రమేశ్ చెబితేనే చేశా

## నకిలీ మద్యం కేసులో సంచలనం...



**జోగి రమేశ్ చెబితేనే చేశానన్న జనార్దన్ రావు**

**టీడీపీ ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆరోపణ**

**జోగి రమేశే సొంత మనుషులతో లీక్ చేయించారని వెల్లడి**

**బెయిల్ ఇప్పిస్తానని చెప్పి మోసం చేశారని వీడియోలో ఆవేదన**

అమరావతి, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టయిన నిందితుడు జనార్దన్ రావు... మాజీ మంత్రి జోగి రమేశ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జోగి రమేశేనని, ఆయన ఆదేశాల మేరకే తాను నకిలీ మద్యం తయారు చేశానని ఒక వీడియో ద్వారా తెలిపారు. మిగతా 2లో...

# విశాఖ సీఐఐ సదస్సు: జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం

**నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు**

**విజయవంతం చేసేందుకు ఇప్పటికే రంగంలోకి దిగిన మంత్రి లోకేశ్**

**జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, నేతలకు ఆహ్వానాలు**

**ముఖ్య అతిథిగా ప్రధాని మోదీని ఆహ్వానించాలని నిర్ణయం**

**పెట్టుబడుల ఆకర్షణ, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంపే లక్ష్యమన్న సీఎంద**

**సదస్సుకు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యే అవకాశం**

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. మిగతా 2లో...




# హాస్టళ్లకు రూ.60 కోట్లు

**భోజనం, జీతాలు, సదుపాయాలు, మరమ్మతులకు కేటాయింపు**

**విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్**

**వైద్య కళాశాలలతో హాస్టళ్లకు లింక్**

**విద్యార్థులకు వైద్య పరీక్షలుఆహార నాణ్యత తనిఖీ**

**సంక్షేమ వసతి గహాల సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
ఎస్సీ , ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గహాల్లో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.60 కోట్లు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ చార్జీలు , తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. ఈ హాస్టళ్లకు కేటాయిం చిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. మిగతా 2లో...




# కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

**జూబ్లీహిల్స్ 20 వేల దొంగ ఓట్ల నమోదు**

**: ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు**



2లో.

# సిబిఐ విచారణ

**కరూర్ తొక్కిసలాట ఘటన**

**సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం**

**జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు**



2లో.

# ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

## పార్లమెంటులో ప్రసంగం..స్వాగగించిన ఎంపిలు

### ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు

టెల్‌అవీవ్, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)** హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో...




# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

**పిల్‌ను తిరస్కరించిన సుప్రీం ధర్మాసనం**

**ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలన ఆదేశం**

న్యూఢిల్లీ, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
రాహుల్ చేసిన ఓట్ చోరీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాహుల్ ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను ూ మిగతా 2లో...



# హాస్టళ్లకు రూ.60 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన , బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని చెప్పారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగిం చాలని సూచించారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.



దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫారాలు, పుస్తకాలు సకాలంలో అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలనీ, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధారించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు వైద్య కళాశాలలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలనీ, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు , సిబ్బంది జీతాలు , డైట్ చార్జీలు , నిర్మాణంతోపాటు ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ వ్యయం, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌లను ముఖ్యమంత్రి ఆదేశించారు.హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలనీ, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ఆదేశించారు.సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగుల శాఖల అధికారులు జ్యోతి బుద్ధప్రకాష్ , బి. షఫియుల్లా, అనితా రామచంద్రన్, క్షితిజ, నిర్మల, క్రాంతి, వెస్లీ, కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఆదర్శంగా రాజధాని





(మొదటి పేజీ తరువాయి)

రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వస్తాయి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితిలో విభజన జరిగింది. రాజధాని ఎక్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా.. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం. అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది ఒక్క అమరావతిలోనే. గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5 వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఇక్కడి రైతులు కూడా బాగుపడతారని హామీ ఇస్తున్నానని అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు.రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని... గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని.. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు. రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది ఇక్కడ పారుతోందని, ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంతో ఆదాయం సృష్టిస్తుందన్నారు. హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు 70శాతం ఆదాయాన్ని సమకూరుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశాఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు. కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా



ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు. అయితే ట్రంప్ మాట్లాడుతోన్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తంచేశారు. మారణహోమం అంటూ నినాదాలు చేశారు. దాంతో వారిని చట్టసభ నుంచి బయటకు పంపివేశారు. ఈ నిరసనలపై ట్రంప్‌నకు స్పీకర్ క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారమంతా గమనించిన ట్రంప్.. సమర్థవంతంగా పనిచేశారని చమత్కరించారు. దాంతో సభ్యులంతా చిరునవ్వులు చిందించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. అక్కడ ఇజ్రాయెల్ చట్టసభ్యులు అగ్రరాజ్య అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గానూ.. రెండున్నర నిమిషాలు పాటు లేచి నిలబడి కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఇజ్రాయెల్‌కు అమెరికా ఎప్పుడూ తోడుగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ సమయంలో ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కాస్త గందరగోళం నెలకొంది. ట్రంప్ మాట్లాడుతున్న సమయంలో పాలస్తీనా-ఇజ్రాయెల్ జాయింట్ పొలిటికల్ పార్టీకి చెందిన ఎంపీ ప్లకార్డు ప్రదర్శించారు. 'పాలస్తీనాను గుర్తించాలి' అంటూ నినాదాలు చేశారు.

# జోగి రమేశ్‌చెబితేనేచేశా

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆయన ఆరోపించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.జనార్దన్ రావు కథనం ప్రకారం, గత ప్రభుత్వ హయాంలోనే తాము నకిలీ మద్యం తయారు చేసినప్పటికీ, ప్రభుత్వం మారడంతో ఆపేశామని తెలిపారు. అయితే, టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేందుకు జోగి రమేశ్ తమను మళ్లీ ప్రోత్సహించారని వెల్లడించారు. "ముందుగా ఇబ్రహీంపట్నంలో ప్లాన్ చేశాం. కానీ, చంద్రబాబుపై బురద జల్లాలంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె సరైన ప్రదేశమని జోగి రమేశ్ చెప్పారు. ఆర్థిక సాయం కూడా చేస్తామని హామీ ఇచ్చారు" అని జనార్దన్ రావు వివరించారు. ఈ పథకంలో భాగంగా తనను ఆఫ్రికాలోని తన మిత్రుడి వద్దకు పంపించారని పేర్కొన్నారు.అయితే, ఈ వ్యవహారాన్ని బయటపెట్టింది కూడా జోగి రమేశేనని జనార్దన్ రావు ఆరోపించారు. "ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తన మనుషులతోనే జోగి రమేశ్ లీక్ ఇచ్చారు. రైడ్‌కు ముందురోజు ఇబ్రహీంపట్నంలో సరుకు పెట్టించి, ఆ తర్వాత సాక్షి మీడియాకు సమాచారం ఇచ్చి రైడ్ చేయించారు. అనుకున్నట్లే చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది" అని ఆయన అన్నారు.జోగి రమేశ్ తనను మోసం చేశారని జనార్దన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. "ఆఫ్రికా నుంచి రావొద్దని, బెయిల్ తానే ఇప్పిస్తానని నమ్మబలికారు. కానీ చివరకు హ్యాండ్ ఇచ్చి, ఈ కేసుతో ఏమాత్రం సంబంధం లేని నా సోదరుడిని కూడా ఇరికించారు. చిన్నప్పటి నుంచి పరిచయం ఉన్నప్పటికీ నన్ను మోసం చేయడంతోనే బయటకు వచ్చి నిజాలు చెబుతున్నాను" అని జనార్దన్ రావు వీడియోలో పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. జనార్దన్ రావు వెల్లడించిన వివరాలు ప్రస్తుతం ఏపీలో సంచలనంగా మారాయి.

# కరూర్ తొక్కిసలాట ఘటన

# సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)** టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ఇటీవల కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ ఘటనపై సుప్రీం కోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనలో కనీసం 41మంది దుర్మరణం చెందారు. తమిళనాట ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు నిరాకరించడంతో పిటిషనర్లు సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దర్యాప్తుపై పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులపై జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఎన్.వి.అంజరియాల తో కూడిన ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంది. దీనిపై అన్ని పార్టీలు వ్యక్తంచేస్తున్న అనుమానాలు తొలగాలంటే సమగ్ర దర్యాప్తు అవసరమని.. అందువల్లే ఈ కేసును సీబీఐకి బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రతినెలా కేసు పురోగతిని కోర్టుకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును విజయ్ ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి అస్రాగార్గ్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటైంది. పోలీసుల దర్యాప్తు, అధికారుల పాత్రపై తాము ఇదివరకే ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. రాష్ట్ర పోలీసు అధికారులతోనే మద్రాస్ హైకోర్టు సిట్‌ను ఏర్పాటుచేసిందని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

# విశాఖ సీఐఐ సదస్సు: జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

పలు దేశాల్లో పర్యటించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు, కీలక నేతలకు ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపుతూ సదస్సు విజయానికి మార్గం సుగమం చేస్తున్నారు.

ఈ సదస్సు సన్నాహకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అమరావతి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరగనున్న ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావాలని, సరికొత్త ఆలోచనలకు ఇది వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీంతో పాటు వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల సీఈవోలను కూడా సదస్సుకు పిలవాలని సీఎం అధికారులను ఆదేశించారు.'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సులో మొత్తం 13 సెషన్లు నిర్వహించనున్నారు. ఇందులో రక్షణ, ఏరోస్పేస్, హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి. జీ20 దేశాలతో పాటు యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యం నుంచి దాదాపు 40 దేశాల ప్రతినిధులు, 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మందికి పైగా దేశ, విదేశీ సీఈవోలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ఈ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో కూడా విశాఖలోనే సీఐఐ సదస్సులు జరిగాయి. ఇప్పుడు నాలుగోసారి కూడా విశాఖే ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

## : ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు

హైదరాబాద్ , **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దొంగ ఓట్ల నమోదు, కాంగ్రెస్ అధికార దుర్వినియోగంపై పార్టీ సీనియర్ నేతలతో కలిసి సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమం చేస్తుంటే%`% ఇక్కడ మాత్రం చోరీ ఓట్లతో గెలవడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఒకే ఇంట్లో 50 దొంగ ఓట్లను నమోదు చేసిన ఘటనపై ఆధారాలను ఎన్నికల సంఘానికి సమర్పించినట్టు తెలిపారు. మొత్తం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ 20వేలకు పైగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని ఆరోపించారు. ఒక్కో వ్యక్తికి మూడు ఎన్నికల గుర్తింపు కార్డులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇష్టా రాజ్యంగా నిధులు వెచ్చించి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రజలకు తాయిలాలు అందిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రులందరూ జూబ్లీహిల్స్‌కు మకాం మార్చి ప్రజలను ప్రలోభ పెడుతున్నారని విమర్శించారు. దొంగ ఓట్లతో పాటు అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# రాహుల్ ఓట్ చోరీ వ్యాఖ్యలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. భాజపా, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు భాజపా నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. తాజాగా దీనిపై పిల్ వేయగా సుప్రీం తిరస్కరించింది. ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు.

## ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి




**కర్నూలు ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్స్ కి రావలసిన ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులు 2 వేల 700 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు సోమవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న లో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ప్రచార ఆర్భాటం తప్ప, ఆచరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకు ఉదాహరణ ఆరోగ్యశ్రీ కింద నెట్ వర్క్ హాస్పిటల్ కి పెండింగ్ బిల్లు ఇవ్వకపోవడం అన్నారు దీనివల్ల హాస్పిటల్ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకోవడమే కాకుండా అనేక పర్యాయాలు కూటమి ప్రభుత్వానికి వారి బాధలు తెలియజేసిన, పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో హాస్పిటల్ యాజమాన్యాలు అక్టోబర్ 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశారని దీనివల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో యాక్సిడెంట్ జరిగి ఆరోగ్యశ్రీ కింద హాస్పిటల్స్ కి వెళ్తే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం సేవలు త్వరితగతిన దొరికేవి అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తూ హాస్పిటల్ యాజమాన్యాలకు పెండింగ్ బిల్లు విడుదల చేయకపోవడంతో వారు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో రాష్ట్రంలో అత్యవసర వైద్యం అందక ఏ ఒక్కరి ప్రాణాలు పోయినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో ఏవైఎఫ్ నాయకులు కుమారు, రాజేంద్ర లు పాల్గొన్నారు

## ఈనెల 16ననరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకించండి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం కర్నూల్ జిల్లా లో నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ ఈనెల 15 తేదీలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని అన్నారు.

సోమవారం నాడు ఓర్వకల్లు మండలంలో సిపిఐ కార్యాలయం నందు మండల సహాయ కార్యదర్శి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓర్వకల్లు సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సుమారుగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీఎస్టీ పేరుతో సామాన్యుడి నడ్డి విరిచి లక్షల కోట్లు వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు జీఎస్టీ భారం తగ్గించి ప్రతి ఇంటికి 15 వేల రూపాయలు మేలు చేశామని అసత్య ప్రచారాన్ని నిర్వహించడానికి వస్తున్న నరేంద్ర మోడీ పర్యటన వ్యతిరేకించాలని ప్రజలను కోరారు జీఎస్టీ తెచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి నెల ప్రతి ఇంటిపై 15000 వసూలు చేసిన దానికి ఏం సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు, రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీ




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా అమరావతి శంకుస్థాపనకు రెండుసార్లు వచ్చిన నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు, రాయలసీమ సస్యశ్యామలం కోసం తక్షణమే సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టును నిర్మించాలని, కడప స్టీల్ ప్లాంట్ ను పూర్తి చేయాలని, ఓర్వకల్లు మండలంలో జయరాజ్ స్టీల్ ప్లాంట్ ఓపెనింగ్ కొరకు వస్తున్న నరేంద్ర మోడీ గారు.ఎయిర్పోర్ట్, సోలార్ గ్రీన్ కో, అనేక కంపెనీలు పుట్టగొడుగుల వస్తున్న కూడా ఇక్కడున్నటువంటి స్థానిక యువతకు ఉపాధి చూపడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నారు.నిరుద్యోగులకుఏలాంటి ఉపాధి చూపకుండా అనేక పరిశ్రమలు కంపెనీలు. ఓపెన్ చేస్తున్నారు. ఈ పరిశ్రమల్లో పనిచేయాలి అంటే బీహార్, ఒరిస్సా వాళ్లకు తప్ప ఇక్కడున్నటువంటి నిరుద్యోగ ఉపాధి కల్పించడం లేదు.యువత పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. తక్షణమే నిరుద్యోగ యువతని ఆదుకోవాలని అలాగే అనేక పరిశ్రమల్లో భూములు కోల్పోయిన రైతాంగాన్ని గుర్తించకుండా విచ్చలవిడిగా భూములు లాక్కొని సరైన అమౌంటు ఎకరాకి చెల్లించకుండా విచ్చలవిడిగా రైతాంగానికి ద్రోహం చేయడం జరిగింది.. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని గుర్తించి ఏఏ పరిశ్రమల్లో ఎంత భూమి పోయింది ఎకరానికి ఎంత నష్టపరిహారం ఇచ్చారు. అని విచారించి ఎంక్వయిరీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఎవరైతే రైతులు భూములు పరిశ్రమలకు ఇచ్చారో వాళ్ళకి ఒక ఇంటికి ఒక జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా ఏఐవైఎఫ్ నాయకులు వలి తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ ని సృష్టించడం ఎందుకు తగ్గించడం ఎందుకు

### -నరేంద్ర మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం నాడు,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ ని సృష్టించడం అందుకు ఇప్పుడు తగ్గించడం ఎందుకు అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు కల్పించలేదు యువతకు సమాధానం చెప్పాలని జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎం నాగ మధు యాదవ్ ప్రశ్నించారు. సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాగ మధు యాదవ్ మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఎందుకు వస్తున్నారని అంటే ఇక్కడున్న యన్ డి ఏ గవర్నమెంట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాలో జి యస్ టికి సంబందించిన వాటి మీద ఈ కార్యక్రమం జరుగుతుందని చెబుతున్నారని జి యస్ టి అనేది 2017 లో నరేంద్ర మోదీ ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి తీసుకున్న నిర్ణయం 5 స్లాబ్ లుగా జి యస్ టి ని విభజించి యన్ డి ఏ గవర్నమెంట్ 8 సంవత్సరాల తరువాత ఈ దేశానికి, దేశ ప్రజలకేదో న్యాయం చేశామని చిన్న మధ్య తరగతి ప్రజలకు ఏదో న్యాయం చేశామని అనుకుంటున్నారేమో అది ప్రజలందరికి తెలుసు 5 స్లాబ్లుగా జియస్టిని ప్రకటించి 8 సంవత్సరాలు ఈ దేశంలోని ప్రజల రక్తమాంసాలు తినేసి ఇప్పుడు ఆ జి




యస్ టి ని సరిచేసి తగ్గించామని జబ్బలు చరుచుకుంటూ నరేంద్ర మోదీ కర్నూలు వస్తున్నారు. ఈ జి యస్ టి ని ప్రారంభించిన రోజే లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జి యస్ టి ని గబ్బర్ సింగ్ టాక్స్ ఇది ప్రజలకు గాని వ్యాపార సంస్థలకు గాని చిన్న మధ్య తరగతి వ్యాపారులకు గాని ఈ దేశానికి మంచిది కాదని చెప్తే అతని పైన వ్యంగంగా మాట్లాడిన బీజేపీ యన్ డి ఏ నాయకులు 8 సంవత్సరాల తరువాత తప్పును సరి చేసుకునే ప్రయత్నం చేస్తుందే తప్ప ఇదేం గణత కాదని ప్రజలందరికి తెలుసు ప్రత్యేకంగా కర్నూలు జిల్లా కు వచ్చి వ్యాపారస్తులతో సమావేశం అవుతున్నారట ఏమి సాధించారాని ఈ జి యస్ టి తో కార్యక్రమం జరుగుతుందో మీరు పునరాలోచించుకోవాలని 5%, 8%, 12%, 18%, 28% అని వివిధ స్లాబ్ ల రూపంలో జి యస్ టి ప్రజల రక్త మాంసాలతో వారి శ్రమని కృషిని లాకొని కొన్ని లక్షల కోట్ల రూపాయలను గడించిన తరువాత ఆ డబ్బు ఎటు పోయిందో కూడా దేశ ప్రజలకు సమాధానం చెప్పకుండా ఈరోజు జి యస్ టి ని తగ్గించామని చెప్పడం కోసం ఇక్కడికి వస్తున్నారని దాని తరువాత 11 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న నరేంద్ర మోదీ నిరుద్యోగులకు సమాదానం చెప్పాలి. ఈ కర్నూలు జిల్లాలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో 22 కోట్ల ఉద్యోగాలకు సమాధానం చెప్పి కర్నూలుకి రావాలని రాయలసీమకు వెనక బాటుతనం కింద బుందేల?ండ్ తరహా ప్యాకెజీ ఇస్తామని, రాయలసీమను అభివృద్ధి పదంలో నడిపిస్తానని చెప్పాడు. దానికి సమాధానం చెప్పి కర్నూలుకు రావాలి. స్పెషల్ కేటగిరి స్టేటస్ ఇస్తాను అని చెప్పి మోసం చేసి రాయలసీమకు ప్రసిద్ధి గాంచిన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుపతిలో మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పి రావాలి. యన్ డి ఏ ప్రభుత్వం కానీ బీజేపీ కానీ జిల్లాకు చేసింది ఏమీ లేదని ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నామని నాయకుల జోబులు నింపడానికి వస్తున్నారా అంబానీ ఆదానీలకు న్యాయం చేయడానికి వస్తున్నారా యువతకు న్యాయం చేయడానికి వస్తున్నారా కర్నూలుకు వచ్చే ముందు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని నాగ మధు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిద్ రాయల్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్.. టీడీపీలోకి జంప్..!

### -ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గం గోనెగండ్ల వైసీపీ నాయకులు తెలుగుదేశం లోకి చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ల సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి అనుచరులు దాదాపు 200 మంది తెలుగుదేశం లో చేరారు. కూటమి పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి భారీ గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ శ్రీకారం



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలంలోని, కాల్వబుగ్గ గ్రామంలో ఉన్న కాల్వబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి నియామక ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే, టిడిపి నాయకులతో కలిసి ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్- జి.నాగముని పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా పాణ్యం నియోజవర్గం ఎమ్మెల్యే-గౌరు.చరిత రెడ్డి సమక్షంలో కాల్వబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరితారెడ్డి, నందికొట్కూరు నియోజవర్గ టిడిపి ఇన్చార్జి గౌరు. వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల.రాజశేఖర్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి చైర్మన్-జి.నాగముని, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్- పెరుగు.పురుషోత్తం రెడ్డి, పాణ్యం వాణిజ విభాగ అధ్యక్షుడునాగిరెడ్డి, నాయకులు ప్రభాకర్ యాదవ్, పార్వతమ్మ, తదితర నాయకుల సమక్షంలో చైర్మన్, పాలకమండలి సభ్యులు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా, నియోజవర్గ,మండల నాయకులు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు బుగ్గరామేశ్వర స్వామి దేవస్థానం ప్రమాణస్వీకారంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయడం జరిగింది.

### ఈనెల16న ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నైనా

## ఓర్వకల్లు మండల సమస్యలను పరిష్కరించాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం,పరిశ్రమల హబ్బుగా ఉన్న ఓర్వకల్లు మండలంలో సమస్యలను 16 వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే సందర్భంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు ఎస్ మధుసూదన్,టిసూర్యనారాయణ ,జి రంగస్వామి జి బుగ్గ రాముడు ,ఆర్ మహేష్, గఫూర్ మీద ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం పరిశ్రమల హబ్బుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకోవడం తప్ప మండలంలోని సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు గత అనేక సంవత్సరాలుగా ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులు కాళ్లు అరిగేలా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు స్పందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు మండలంలో అనేక పరిశ్రమలు సోలార్ ప్లాంట్ రక్షణ పరిశోధన కేంద్రం జయరాజ్ స్టీల్ ప్లాంట్ ఎయిర్పోర్ట్



నిర్మాణాలు పూర్తిచేసుకున్నాయని వివిధ రకాల కంపెనీలు రాబోతున్నాయని చెప్పడమే తప్ప అందులో భూములు కోల్పోయిన రైతుల గురించి మండలంలో చదువుకున్న యువత గురించి ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఉన్నతాధికారులు ఆలోచించే పరిస్థితి లేదని అన్నారు ఇప్పటికే నెలకొల్పిన పరిశ్రమల్లో భూములు కోల్పోయిన రైతుల పిల్లలకి గాని స్థానికంగా ఉండే యువతకు గానీ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాలు బీహార్ జార?ండ్ బెంగాల్ చత్తీస్గడ్ అనేక రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి పరిశ్రమల్లో ఉపాధి కల్పిస్తున్నారని ఇక్కడున్న స్థానిక యువత మాత్రం ఉద్యోగాలు లేక సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు గతంలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు విన్నవించగా జయరాజ్ స్టీల్ ప్లాంట్ లో కిందిస్థాయి ఉద్యోగాలు సీపర్ పోస్టులు కొంతమందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు పరిశ్రమల హబ్బుగా పేరొందిన ఓర్వకల్లు లో ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారై ప్రజలు నడవలేని పరిస్థితికి చేరిందని కాలువలు లేక డ్రైనేజీ పేరుకు పోతుందని విమర్శించారు ఇప్పటికైనా నరేంద్ర మోడీ గారు రాష్ట్రానికి మరియు ఓర్వకల్లు మండలానికి వచ్చే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి తక్షణమే పరిశ్రమల్లో భూములు కోల్పోయిన రైతులకు ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఓర్వకల్లు మండల కేంద్రమైన గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో యువత రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని విమర్శించారు

## కల్తీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం నాడు,వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నకిలీ మద్యం పై కర్నూలు ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

కల్తీ మద్యంకి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మహిళలతో,నాయకులతో కలిసి మద్యం బాటిళ్లతో ధర్నా చేశారు అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ. 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడికక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది. 2. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే... ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది. 3. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు,







అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మద్యం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసింది. 4. కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేని తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. 5. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగ్గా, వీడియోల సాక్షిగా బయటపడింది. 6. వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది. 7. అందుకనే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు. మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా. రెండూ చేస్తున్నాడు. 8. ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు. అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్సార్సీపీ కోవర్డుటు అని ప్రచారం చేస్తున్నాడు. 9. అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్సార్సీపీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరకలాగ నడుపుకుంటూ పోతాడు. 10. ఏలూరు జిల్లాకు చెందిన ఒక టీడీపీ నాయకుడు, డజన్లకొద్దీ కేసులున్న నాయకుడు, ఎవర్నిపడితే వారిని తిట్టి, కొట్టే నాయకుడు ఇప్పుడు దారుణంగా కల్తీ మద్యం దందా నడుపుతున్నాడు. మరి అతను ఉన్నది ఆంధ్రాలోనే కదా? ఆఫ్రికాతో సంబంధాలు లేకుండానే అతడు ఎలా నడపగులుగుతున్నాడు. 11. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే. నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలుబయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసిది, బెల్టుషాపుల్లో తనిఖీలు చేసిది. పర్మిట్ రూమ్స్ లో తనిఖీలు చేసేది. కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు. నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు. అలా ఎందుకు జరగలేదు? కారణంచంద్రబాబు ఇలా డైవర్ట్ ఎందుకు చేస్తున్నాడో తెలియనిది కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నకిలీ యూనిట్లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి. వాటినుంచి యథేచ్ఛగా లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై అవుతోంది. ఒక బాటిల్లో కోసం చేస్తున్న ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే. కాని వారికి బాటిల్ దగ్గర రూ.90 లు మిగులుతుంది. ప్రతి ఏటా చూస్తే వేలాది కోట్ల దందా ఇది. పై నుంచి కింది స్థాయి వరకూ పంచుకుంటున్నారు. 12. అందుకనే ఈమధ్యకాలంలో 99ల లిక్కర్ను, చీప్ లిక్కర్ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించింది. ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారు. దీనికి కారణంగా. వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పించడమే. దీనిపైకూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తాం అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, మండలనటులకు నాయకులు, మహిళలు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ద్వారా రైతులకు ఆర్థిక లబ్ది చేకూర్చండి

## పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి









**శ్రీ సత్యసాయి వ్యవసాయం, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఉద్యోగాలు కానీ ఉపాధి కానీ లేకుండా పోయాయని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జనసేన నాయకులు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,కాళహస్తి దేవస్థానం పాలకవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ ,మండల కన్వీనర్లు రామకృష్ణ, రాష్ట్ర డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిని ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కార్మికులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. కనీసం పరిశ్రమలు ఈ రాష్ట్రానికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ద్వారా 15 వేలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు అంతేకాకుండా విశాఖపట్నంలో రూ.87 వేల రూ.500 కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం భవిష్యత్తులో పరిశ్రమల హబ్ గా మారడం ఖాయమన్నారు. అదేవిధంగా సహకార సొసైటీల ద్వారా రైతులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే విధంగా పాలకవర్గ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికే తగిన గుర్తింపుని ఇస్తామని అందుకు ఈ పదవులు పొందిన వారే నిదర్శనమన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు సమాన స్థాయిలో అందజేస్తోందని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 95 శాతం అమలు చేశామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు సామాజిక పెన్షన్లను రెట్టింపు పెంచి సుమారు 65 లక్షల కుటుంబాలకు రూ.4400 కోట్లు నిధులు అందజేస్తోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా చదివే ప్రతి విద్యార్థికి ఏటా రూ.13వేలు తల్లి ఖాతాలో జమ చేసి రాష్ట్రంలో రూ.8700 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ తగ్గింపు వల్ల అన్ని వస్తువులపై ధరలు మరింత తగ్గి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూర్తోందని తెలిపారు. తలమర్ల ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు నరసింహులు,జయ చంద్ర చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి డైరెక్టర్లు నరసింహులు, పల్లి జయచంద్రను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి వారికి పుష్ప గుచ్చం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు ,లక్ష్మీనారాయణ లు ప్రసంగించారు. అంతకుముందు తలమర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సందర్శించారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పుట్టపర్తి మండలం బడే తండాకి చెందిన మంగావత్ వెంకటేష్ నాయక్ కుమార్తె పవిత్రబాయి వైద్య చికిత్స నిమిత్తం కింద రూ 1లక్ష 50వేలు, అదేవిధంగా ఏనుగులపల్లికి చెందిన జనార్ధనకు రూ.20 వేలు ,ఆమడగూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన చందనకు రూ. 1,56, 520 రూపాయలను ఆర్థిక చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్, ముమ్మినేని వెంకట రాముడు,సర్పంచ్ నాగరత్నమ్మ, కమ్మన్న, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, సామకోటి ఆదినారాయణ, నాగేంద్రప్రసాద్, శంకరప్ప, గుత్తి బావయ్య ,వెంకట రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో సిపిఆర్ అవగాహన వారోత్సవాలు

### - ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ




**అనంతపురం (వైద్యం), అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలో కార్డియో పల్మనరీ రిససిటేషన్ అవగాహన వారోత్సవాలను అనస్థీషియా ప్రధాన విభాగాధిపతి ఆచార్య ఏ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అక్టోబర్ 13 నుంచి 17 వరకు సిపిఆర్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనెడిక్ట్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని సి. పి.ఆర్ ద్వారా కాపాడితే వారి కుటుంబానికి ఎంతో మేలు చేసినట్లు ఉంటుందన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎల్.సుబ్రమణ్యం మాట్లాడుతూ మెదడుకు రెండు నుంచి మూడు నిమిషాలు వరకు ప్రాణ వాయువు అందకపోయినా కోలుకోలేని నష్టం వాటిల్లుతుంది కావున ఆ సమయం లో తక్షణమే సి.పి.ఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడొచ్చన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బెనెడిక్ట్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కి సి. పి.ఆర్ పైన అవగాహన కలిగి ఉండటం తప్పని సరి అని అన్నారు. అనస్థీషియా ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ నవీన్ మాట్లాడుతూ సామాన్యుడు కూడా సి. పి.ఆర్ యొక్క ప్రాముఖ్యత ను తెలుసుకోవడం ద్వారా ఇరుగు పొరుగు వారికి తెలియజేయడం ద్వారా ఎంతో మందిని అత్యవసర పరిస్థితుల్లో రక్షించవచ్చన్నారు. ఈ సందర్భం గా ఎంబిబిఎస్ విద్యార్థులకు,పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లకు క్విజ్,సమాజంలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్.జి.ఓలు, యూత్ క్లబ్ లు ఎవరైనా ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కోసం అనస్థీషియా విభాగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో అనస్థీషియా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ లు డాక్టర్ మధుసూదన్,శ్రీహరి బాబు,ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ మనోహర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్ సుమన్ గోపీచంద్,డాక్టర్ లలిత భవాని,పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు,ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు అభినందనలు

### -అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం ఎడ్యుకేషన్, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నూతన ఉపాధ్యాయులు ఇవాళ పాఠశాలలకు తొలిసారిగా వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురం నగరంలోని పలు పాఠశాలలకు వెళ్లి నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నత పాఠశాలలకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా వెళ్లారు. వారిని పలకరిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. నూతన ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. నూతన యువ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సత్కరించారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ కూడా రాలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో 2019 లోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పారన్నారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కేవలం ఐదు నెలల్లోని ప్రక్రియను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 16,347 మంది కొత్త పాఠశాలలకు వెళ్లారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 57 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారన్నారు. ప్రస్తుతం వారిలో చాలా ఆనందం కనిపిస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని డీఎస్సీలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడింది తీసుకొచ్చారని.. 10 లక్షల ఉద్యోగాలు కూడ వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎంఈఓ వెంకటస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంపై వైసీపీ రణభేరి



## ఎక్సైజ్ డీసీ కార్యాలయం వద్ద ధర్నా

## వైసీపీ నాయకుల అరెస్ట్‌కు యత్నం



**అనంతపురం ఎక్సైజ్, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమాలా మార్చి, దానిని రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకులు వైఖరి.. కూటమి ప్రభుత్వం మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. నకిలీ మద్యానికి కొమ్ముకాస్తున్న డిప్యూటీ కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అందులో భాగంగా సోమవారం

ఎక్సైజ్ శాఖ ఎదుట నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టారు. వైసీపీ నేతలతో ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి మంతనాలు జరిపి ఆందోళన విరమించాలని సూపరింటెండెంట్ కోరారు. డిప్యూటీ కమిషనర్ వచ్చే వరకు కదిలేదంటూ రెండున్న గంటల పాటు అక్కడే బైఠాయింపు కొనసాగింది. చివరకు కార్యాలయానికి తాళం వేసే ప్రయత్నం వైసీపీ శ్రేణులు చేశారు. అంతలోనే ఆందోళన వద్దకు చేరుకున్న టూటౌన్ సీఐ శ్రీకాంత్.. ఆందోళన చేస్తున్న వారిని అరెస్ట్ చేసే ప్రయత్నం చేయసాగారు కాసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం పోలీసుల తీరుపై వైసీపీ నాయకులు మండిపడ్డారు. ఎట్టకేలకు డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య రావడంతో ఆందోళన విరమించి వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. నకిలీ మద్యం అరికట్టాలని, విస్తృత తనిఖీలు చేయాలని నేతల డిమాండ్ చేశారు. అనంతరం బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపి ప్రజల ప్రాణాలు కాపాడాలని విన్నవించారు. కూటమి ప్రభుత్వంలో నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి..వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బడి, గుడి, పబ్లిక్ ప్లేసుల్లో ఏర్పాటు చేసిన వైన్ షాపులు, బార్ల లైసెన్సులను రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ కాసిం, డిప్యూటీ మేయర్ కోటం విజయ్ భాస్కర్ రెడ్డి, టిప్యూటీ మేయర్ వాసంతి, వైసిపి విభజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయగిరిజమ్మ, వైయస్సార్ విద్యార్థి విభాగం చంద్రశేఖర్ యాదవ్, ఎస్సీ సెల్ ఓబులేసు, ఆలమూరు శ్రీనివాస రెడ్డి, శాసనమండలి సభ్యురాలు మంగమ్మ, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు, వైయస్సార్సీపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# ఫిష్ మాల్ట్ తొలగించకూడదని కలెక్టర్ కు బెస్త సేవా సంఘం వినతి!

### - బెస్త సేవా సంఘం జిల్లా నాయకులు హరినాథ్



జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న బెస్త సేవా సంఘం జిల్లా నాయకులు హరినాథ్,బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ తదితరులు

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన"ఫిష్ ఆంధ్ర ఫిట్ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా బెస్త శరత్ కు ఫిష్ మాల్ట్ ఏర్పాటు చేసుకొనుటకు నగరంలో గల సిరికల్చర్ ఆఫీసు ముందు స్థలం కేటాయించిన కారణంగా శరత్ రూ.7 లక్షలు ఖర్చు చేసి మాల్టు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనాటి నుండి చేపల అమ్ముకొని బ్రతుకుతూ జీవనం కొనసాగిస్తుంటే సిరికల్చర్ ఆఫీసర్లు సదరు మాల్ట్ తొలగించాలని డిమాండ్ చేయగా పోలీసుల సహాయంతో తొలగించడానికి ప్రయత్నించారన్నారు. అందులో భాగంగానే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొని పోగా తొలగించడానికి సిలకల్చర్ వారికి ఎటువంటి అధికారం లేదని, తొలగించకూడదని వారికి ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,ఉపాధ్యక్షులు గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర,నాయకులు వెంకీ,ఎర్రి స్వామి, నారాయణస్వామి,మాల్ట్ యజమాని శరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
మంగళవారం14 అక్టోబర్ 2025

## జగ్గయ్యపేటలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ర్యాలీ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట పట్టణంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ పద్ధతి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ప్రజల్లో పన్నులపై అవగాహన పెంచే కార్యక్రమాలు సమాజానికి మేలు చేస్తాయని తెలిపారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాం సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎంపీడీవో నితిన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నసరత్ జాహ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కార్మిక నాయకులు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం విశేషం.

## "సూపర్ జీఎస్టీతో వాణిజ్య రంగానికి ఊపెత్తిన కొత్త దారులు

### - గిగ్ వర్కర్ల బైక్ ర్యాలీతో విజయవాడలో ప్రచారం ప్రారంభం"



**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" ప్రత్యేక ప్రచార కార్యక్రమం విజయవాడ అర్బన్ పరిధిలో ఘనంగా ప్రారంభమైంది. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు సాంబమూర్తి రోడ్డులో గిగ్ వర్కర్లతో నిర్వహిం చిన బైక్ ర్యాలీకి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణలతో వ్యాపార రంగానికి కొత్త ఊపు లభించిం దని, వినియోగదారులకు ప్రత్యక్షంగా మేలు కలుగుతోం దని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఆన్‌లైన్ ఆర్డర్ల పెరుగుదల గిగ్ వర్గానికి కొత్త అవకాశాలు తెరచిందని అన్నారు. బైక్ ర్యాలీ సాంబ మూర్తి రోడ్డు నుండి మాచవరం ఆంజనేయస్వామి ఆలయం మీదుగా సభా ప్రాంగణానికి చేరుకుంది. ర్యాలీలో స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ర్యాపిడో వంటి సంస్థలకు చెందిన గిగ్ వర్కర్లు పాల్గొన్నారు.కార్యక్రమంలో జోన్–2 సంయుక్త కార్మిక కమిషనర్ ఎ.రాణి, ఉప కమిషనర్ జి.ధనలక్ష్మి, ఇతర కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు. గిగ్ వర్గానికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.

## అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారమే లక్ష్యం: కలెక్టర్ లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అర్జీలు పంపిన పౌరులకు సంతృప్తికర పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, 153 అర్జీలు స్వీకరించారు.అధికారులపై ప్రజల ఫీడ్‌బ్యాక్ పరిగణనలోకి తీసుకుని,ఉత్తమ ప్రవర్తనతో ప్రజలకు సేవలందిం చాలని సూచించారు. మార్గదర్శ కాలకు అనుగుణంగా వ్యవహ రించని అధికారులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా రు. కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. అర్జీలలో రెవెన్యూ శాఖకు 52, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు 19, పోలీస్ శాఖకు 18 ఫిర్యాదులు వచ్చాయి.

### కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం నంజంపేటగ్రామానికి

## మృతికి హాజరైన ఎమ్మెల్సీ భరత్ మరియు జడ్పీ చైర్మన్ వాసు



**రిపబ్లిక్ న్యూస్ రామకుప్పం అక్టోబర్ 13**
శాంతిపురం మండలం నంజంపేట గ్రామానికి చెందిన వైకాపా రాష్ట్ర వాల్మీకి వైస్ చైర్మన్ సుబ్బరాజు తల్లి జయమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించిన చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసరావు(వాసు)ఎమ్మెల్సీ భరత్ గారు శాంతిపురం జడ్పిటిసి శ్రీనివాసులు గారు తదితరులు. పాల్గొనడం జరిగినది

## యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లాలో యువతలో కళా నైపుణ్యం, జాతీయతా భావం పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్స వాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ్ తెలిపారు.ఈ సందర్భంగా, సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో యువజనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో జరుగుతుందని తెలిపారు.2025 సెప్టెంబర్ 1 నాటికి 15–29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లాకు చెందిన యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.పోటీ విభాగాలు:ఈ "వికసిత్ భారత్ – జిల్లా స్థాయి కల్చరల్ అండ్ ఇన్నోవేషన్ ట్రాక్" కార్యక్రమంలో క్రింది అంశాల్లో పోటీలు జరుగనున్నాయి:ఫోక్ డ్యాన్స్‌స్టోరీ రైటింగ్‌పెయింటింగ్‌కవిత్వం (%ఖాశీవ్‌తీఎ)%డిక్లమేషన్ (ప్రసంగం)ఇన్నోవేషన్ (నవోమ్మేషాలు)జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆసక్తిగల యువత %https://short-url.org/1gYpz% లింక్ ద్వారా అక్టోబర్ 22లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. అలాగే, అక్టోబర్ 23 ఉదయం వేదిక వద్దనూ నమోదు చేసుకో వచ్చు అన్నారు.జిల్లాస్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో విజేతలు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవుతారు.మరిన్ని వివరాలకు: 99495 22694 90321 15987(కార్యాలయ సమయాల్లో సంప్రదించగలరు)

## హంద్రీనీవా కాలువలో వ్యక్తి గల్లంతు

**ఆత్మకూరు (క్రైమ్), అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట గ్రామానికి చెందిన నాగభూషణం అనే వ్యక్తి ఇటీవల తమ సమీప బంధువు జీడిపల్లిలో మృతి చెందడంతో సోమవారం కర్మకాండకు వెళ్లి వస్తూ మార్గం మధ్యలో పంపనూరు హంద్రీనీవా కాలువలో స్నానం చేయడానికి వెళ్లి, నీటి ప్రవాహానికి కాలువలో గల్లంతయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బందువులు పోలీసులకు సమాచారం అందించారు. దీనితో ఆత్మకూరు పోలీసులు గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివరాలు తెలియాల్సి ఉంది.



గల్లంతైన వ్యక్తి,నాగభూషణం (ఫైల్ ఫొటో)

## కంచికచర్లలో "సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ ౧-చిరు వ్యాపారులకు జీఎస్టీ ప్రయోజనాలపై అవగాహన





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం నాడు కంచికచర్ల పట్టణంలోని చెవిటికల్లు సెంటర్ వద్ద "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా చిరు వ్యాపారులకు కరపత్రాలు పంపిణీ చేసి, జీఎస్టీ ద్వారా లభించే ప్రయోజనాలపై వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన తంగిరాల సౌమ్య ఇలా అన్నారు: "సూపర్ జీఎస్టీ వ్యవస్థ ద్వారా చిన్నతరహా వ్యాపారులు, సన్నకారు వ్యాపారస్తులు ఎంతో లాభ పడుతున్నారు. ఇది సామాన్య ప్రజలకు సేవింగ్స్‌ను అందిస్తూ, వ్యాపార విస్తరణకు సహాయపడుతోంది. ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది." కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళలు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.కరపత్రాలలో జీఎస్టీ ద్వారా వ్యాపారులకు లభించే క్రింది ప్రయోజనాలు వివరించబడ్డాయి:పన్నుల సరళీకరణసేవింగ్స్ పెంపువ్యాపార విస్తరణకు అవకాశాలురిజిస్ట్రేషన్‌తో లభించే ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలుఈ అంశాలపై స్థానిక వ్యాపారులు విశేష ఆసక్తి కనబరిచారు. గిగ్ వర్క్‌లా, చిన్నతరహా వ్యాపారాల వృద్ధికి జీఎస్టీ ఎలా తోడ్పడుతోందో తెలుసుకుని వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
పలుకుబడి ఉన్న అతిథులు:
కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబుకూటమి నాయకులుమహిళా సంఘాల సభ్యులువాణిజ్య పన్నుల శాఖ ప్రతినిధులుస్థానిక వ్యాపారులు, ప్రజానీకంభవిష్యత్తు కార్యాచరణ:ఈ తరహా కార్యక్రమాలు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాలలో కూడా నిర్వహించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. చిరు వ్యాపారులకు, సామాన్యు లకు జీఎస్టీపై మరింత అవగాహన కల్పించేందుకు శిక్షణా శిబిరాలు, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

# గిగ్ వర్కర్లకు ఉపాధి మెరుగు

### - స్వయం ఆధారిత జీవన విధానానికి బలపడుతున్న గిగ్ ఎకనామీ







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సోమవారం నాడు నందిగామలోని తమ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో గిగ్ వర్కర్ల ప్రాధాన్యత, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కీలక వ్యాఖ్యలు చేశారు.
ఈ సందర్భంగా, కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "గిగ్ వర్కర్ల అభివృద్ధి %-% జీఎస్టీ సంస్కరణలు" అనే అంశంపై జరిగిన బైక్ ర్యాలీకి జండా ఊపి సౌమ్య ప్రారంభం చేశారు.
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య వ్యాఖ్యలు:
గిగ్ ఎకనామీ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారిందని, యువత స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగుతున్నారని, జీఎస్టీ వంటి సంస్కరణల వల్ల గిగ్ వర్కర్లకు పారదర్శకత, వ్యాపార ప్రోత్సాహం, ఆర్థిక అవకాశాలు పెరిగినట్లు తెలిపారు.
గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ ఆధారంగా పన్ను రాయితీలు, రుణ సౌకర్యాలు, సబ్సిడీలు, మరియు సోషల్ సెక్యూరిటీ ప్రయోజనాలు ప్రభుత్వం అందిస్తోందని వివరించారు.
నందిగామ నియోజకవర్గంలో గిగ్ వర్కర్లకు మరింత శిక్షణా కార్యక్రమాలు, మార్గదర్శకాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు:
మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి
ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు
వాణిజ్య పన్నుల శాఖ ప్రతి నిధులు, కార్మిక శాఖ అధికారులుకూటమి నేతలు, గిగ్ వర్కర్లు, మరియు ఇతర స్థానిక ప్రముఖులు.

# నకిలీ మద్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

### - కంచికచర్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన

**ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల: అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం వ్యాపారాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కంచికచర్ల ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయం వద్ద భారీగా నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు డా.మొండితోక జగన్మోహనరావు నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో బెల్ట్ షాపుల ద్వారా నకిలీ మద్యం నిర్భందంగా విక్రయించబడు తోంది. ఇది ఆపద స్థాయికి చేరిన సమస్య. చంద్రబాబు నాయుడు తన అనుచరుల కోసం నకిలీ మద్యం వ్యాపారాన్ని ఒక కుటీర పరిశ్రమగా మార్చి, ఆదాయ వనరుగా వినియోగిస్తున్నాడు" అని ఆరోపించారు. అయితే ఈ నకిలీ మద్యం %చీ% బ్రాండ్ల పేరుతో విక్రయించబడుతూ, జనజీవితాన్ని ప్రమాదంలోకి నెట్టుతోందని, దీనిపై సీబీఐ ద్వారా విచారణ



జరిపించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

**పోలీసుల జోక్యం %-% ఉద్రిక్తతలు**

నిరసన అనంతరం నేతలు, కార్యకర్తలు ర్యాలీగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు కదలారు. అయితే, పోలీసులు ర్యాలీకి అనుమతి లేదని చెబుతూ వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొంతకాలం పాటు ఉద్రిక్త వాతావరణం



నెలకొన్నది.ఈ గందరగోళంలో మాజీ ఎమ్మెల్యే డా. జగన్మోహనరావు ను పోలీసులు అరెస్ట్ చేసి, కీసర టోల్‌గేట్ సమీపంలో విడుదల చేసినట్లు సమాచారం.
ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, మహిళా విభాగం నాయకులు, ఇతర కీలక నాయకత్వ సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు లక్ష్యం

### లావుకృష్ణ దేవరాయలు -రైతులకు కనీస మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించేందు కు కేంద్ర ప్రభుత్వం అనుమతిం చిందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయా లన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయ లు తెలిపారు.విజయవాడలోని పటమట యనమలకుదురు రోడ్డులో ఉన్న ఎఫ్‌సీఐ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడారు. రైతుల కు కనీస మద్దతు ధర (%మీఖా%) లభించేలా చర్యలు తీసుకుంటా మని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్‌లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు జరిగిందని, ఈసారి దాదాపు రెట్టింపు లక్ష్యంతో పనిచేస్తున్నా మని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు, పంజాబ్ తర్వాతే ఎక్కువ మొత్తంలో బియ్యం సేకరణకు అనుమతి లభించిందని పేర్కొన్నారు. 10 శాతం బ్రోకెన్‌తో 14 లక్షల టన్నుల బియ్యం సేకరించేందుకు అవకాశం ఉందని వివరించారు.రబీ సీజన్‌లో కూడా కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందని, వర్షాభిషేకం కారణంగా పంట దిగుబడి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తే, భారత ఆహార సంస్థ కొత్త గిడ్డంగులు నిర్మించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తికి 45 మెగావాట్ల సామర్థ్యం గల ప్లానెళ్లను ఎఫ్‌సీఐ గిడ్డంగుల్లో అమర్చే యోచన ఉందన్నారు. రాష్ట్రంలో పోషక విలువలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ ను ప్రతి నెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. దీన్ని 24.47 లక్షల మందికి మధ్యాహ్న భోజన పథకం ద్వారా, 55,746 అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నా మని చెప్పారు.ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎఫ్‌సీఐ ఏపీ జీఎంస్ విజయ్ కుమార్ యాదవ్, ఇతర అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించండి

## రాష్ట్ర రెవెన్యూ - రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)**
బహిరంగ సభకు వచ్చే ప్రజలకు మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు బాగా కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ %ఙ% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాట్ల పై రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , రాష్ట్ర రెవెన్యూ %ఙ% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి , రవాణా శాఖా మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ , ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,



వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు..
ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. ప్రధాని మోదీ పర్యటన రీత్యా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రులు సూచించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మంచినీరు, రవాణా, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు.
సమావేశంలో ఐఏఎస్ అధికారి విజయ సునీత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆదోని ఎంఎల్ఏ డా.పార్థసారథి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వర రావు, కనిగిరి ఎమ్మెల్యే నరసింహ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు..

# కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలి

## ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)**
కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ తెలిపారు.. సోమవారం ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కంట్రోల్ రూమ్ పని తీరు పై ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు..
ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ



కంట్రోల్ రూమ్ లో పని చేసే వారు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీ లు వేసుకొని ప్రతి 3 గంటలకు ఒకసారి అని టీం ల నుండి సమాచారం తెప్పించుకోవాలన్నారు..ప్రతి యొక్క టీమ్ చేస్తున్న పని ఏ రకంగా జరగాలో ఆ రకంగా జరుగుతుందా? లేదా? సరైన సమయంలో పనులు మొదలుపెట్టారా? లేదా? నిర్దేశించిన సమయంలో పని పూర్తయిందా? లేదా? అనే వివరాలను సేకరించి తెలియజేయడానికే కంట్రోల్ రూమ్ లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ ఎం ఎస్ రూపంలో జరుగుతున్న పనుల గురించి వివరాలు పంపాలన్నారు. ముఖ్యంగా ఏ పని పురోగతి లేదు అనే విషయాలను హైలైట్ చేసి పంపాలన్నారు..
సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, ఐఏఎస్ అధికారి విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల ప్రాణాలు మద్యంతో చేలగాటం ఆడుతున్న చంద్రబాబు

## -నకిలీ మద్యం వెనుక తెలుగుదేశం ముసుగు -ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన చంద్రబాబు....!





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):**
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ ల, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోనీ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ బుట్టా శివ నీలకంఠ , శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ బుట్టా ప్రతుల్ మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ



ఇటీవలే బటయపడింది. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే.., ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు, అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మందం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసింది. కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తిచేస్తున్నాం మద్యాన్ని తాగే అలవాటు ఉన్నవారు కాస్త జాగ్రత్తగా చూసుకోండి అటు ఇటూ అయితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది లివర్లు, కిడ్నీలు, ఇట్టే పాడైపోతాయి తస్మాత్ జాగ్రత్త పైగా లిక్కర్ కేసు నిందితుల్లో గతంలోకూడా నేరాలు ఉన్నాయి మీకు అత్యంత సన్నిహితుడైన కట్టా సరేంద్ర నాయుడు ఒక డబుల్ మర్డర్ కేసులో జీవిత శిక్షపడింది చివరకు 2016–17 మధ్య ఇదే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి మరీ విడుదలచేసింది అలాంటి వ్యక్తులను కల్తీ లిక్కర్ దందాకు వాడుకుంటున్నారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు,ఎంపీటీసీ లు,సర్పంచులు, రాష్ట్ర /జిల్లా/నియోజకవర్గ/పట్టణ /మండల/గ్రామ/కమిటీ సభ్యులు, అనుబంధ విభాగల సభ్యులు,మహిళలు, నాయకులు, కార్యకర్తలలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు డ్రోన్లు పంపిణీ

## -ఎమ్మెల్యే డాక్టర్ జయనగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలోని గోనెగండ్ల మండలం హెచ్.కైరవాడి గ్రామంలో ఇద్దరు రైతులకు 80 శాతం రాయితీతో రూ.10 లక్షల విలువ గల వ్యవసాయ డ్రోన్లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు రాయితీలపై డ్రోన్లు సరఫరా చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి -సంక్షేమానికి మారుపేరు ఎమ్మెల్యే బివి

## -మాట నిలబెట్టుకుంటున్న..ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):** స్థానిక 26వ. వార్డ్ 90వ. బూత్ ప్రజలకు రోడ్లులు డ్రైనేజీలు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రజలకు బివి వాగ్దానం చేయడం జరిగింది .. దానిలో భాగంగా నేడు 90వ. బూత్ లో పర్యటనలో భాగంగా 26వ.వార్డులో నెలకొన్న సమస్యలు అయిన రోడ్లు కల్వర్టును డ్రైనేజీ లు క్షుణంగా పరిశీలన చేసి రెండు నెలల్లో రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేస్తామని 26వ వార్డ్ 90 బూత్ నెహ్రు నగర్ కాలనీ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 90వ.బూత్ ఇంచార్జ్ పందికోన ఈరన్న మరియు 26వ వార్డు ఇన్చా ర్జ్ నాగరాజు మరియు రాజు మరియు తదితర పురపాలక సిబ్బంది మరియు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు .

# మోదీ పర్యటన విజయవంతం కావాలి

## -హోమం చేపట్టిన బిజెపి నాయకులు





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):** ఈనెల 16వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా కు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సూపర్ జిఎస్టి ,సూపర్ సేవింగ్స్ పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి , నవగ్రహ హోమం మరియు రుద్ర హోమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ హోమం ప్రధాని మోదీ గారి మన జిల్లా పర్యటన విజయవంతం కావాలని దేశంలో జీఎస్టీ తగ్గిన తర్వాత మొట్టమొదటి సభ కారణంగా ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా ఉండాలని వారు చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజు దేశాయ్, జిల్లా కార్యదర్శి 21వ వార్డ్ కౌన్సిలర్, విజిఏ దయాసాగర్ బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, బిజెపి సీనియర్ నాయకులు రామన్న గౌడ్, మరియు ముఖ్యమైన కార్యకర్తలు.. శిల్పి భాస్కర్, గాజుల సురేంద్ర, కాసుల రాము, లోకేష్, నరసప్ప, రంగస్వామి,బి ఎన్ ఈరన్న నందవరం మండల నాయకులు శివ, దండు వీరేష్, వడ్డె బజారి, మల్లికార్జున ఆచారి, రవి మరియు కార్యకర్తల పాల్గొన్నారు.

# భవన నిర్మాణ నిధులను దారిమళ్లించే ప్రయత్నం చేయడం దారుణం

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మికులకు 13 గం"పని విధానాన్ని రద్దు చేయాలి

## -ఐ.ఎఫ్.టీ.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులు అనేక సంవత్సరాలు సుదీర్ఘకాలం పోరాడు సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును యధావిధిగా కొనసాగించాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించాలని ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. సోమవారం నాడు (ఐ.ఎఫ్.టి.యు)అనుబంధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన13 గంటల పనివిధానం రద్దు చేసి, 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో ఉన్నా లేకున్నా తక్షణమే సంక్షేమ బోర్డు నుండి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలిపారు. సహజ మరణం చెందిన కార్మికుడికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు . సంక్షేమ బోర్డులో చేరిన ప్రతి కార్మికునికి బ్రతికున్నంత కాలం వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు . మహిళా కార్మికులకు ప్రసూతి అలవెన్స్ కింద 50వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు ఇచ్చిన కార్డు ద్వారా కుటుంబానికి ఉచిత వైద్యం అందించాలని కోరారు సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికుల కుటుంబంలో పిల్లలకు బీహార్ రాష్ట్ర తరహాలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ప్రతినెల వృద్యాప పింఛన్ ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బాబు,డివిజన్ నాయకులు మల్లికార్జున ,వీరేశ్,వీరా రెడ్డి,రాజేంద్ర,బజారప్ప,రూపేష్,హరి,సోమప్ప,ఉపేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ రూ. 22 లక్షల చెక్కులు అందజేత

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 20 మందికి 22లక్షల 17వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత విస్తృతం అయ్యేలా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోనూ లేదా ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేట్ ఆస్పత్రు ల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇలాంటి వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క అనంతపురం నియోజకవర్గంలోని ఇప్పటి వరకు మూడున్నర కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం 560 పడకలు మాత్రమే ఉందని దీనిని 1200 పడకలకు మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే డిపిఆర్ లు ప్రభుత్వానికి అందించినట్లు చెప్పారు. వైద్యం కోసం అనంతపురం నగరానికి తెలంగాణ ప్రాంతం నుంచి కూడా వస్తున్నారన్నారు.. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# పోషకాహారమే ఆరోగ్యానికి ఆధారం

**-ఐసీడిఎస్ సూపర్ వైజర్ బ్లాండీనా**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 13**
ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా తల్లులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పోశాఖహారం పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన ఐసిడియస్ సూపర్వైజర్ బ్లాండినా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది.అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి.వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు.పోషకాహారం శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది శరీరానికి అవసరమైన శక్తిని, పెరుగుదలను, విధులను నిర్వర్తించడానికి సహాయపడుతుందనీ, సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయనీ, రోగనిరోధక శక్తి పెరుగి జీర్ణక్రియ మెరుగుపడుతుందని అన్నారు. పోషకాహార లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని కావున తల్లులు బాలింతలు, గర్భిణులు సహజసిద్ధంగా లభించే పండ్లు, తాజా కూరగాయలు తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అందరితో పోషణమాసం ప్రతిజ్ఞ చేయించి చిన్న పిల్లలకు అన్నప్రాసన చేయించుట జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న తో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించుట జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఎం.ఎల్.హెచ్.పి శ్రీలత, ఏ.ఎన్.ఎం. లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ఎన్.వరలక్ష్మి, ఏ.వినోద,టి.పద్మ, ఏ.దేవేంద్ర,ఆశా కార్యకర్తలు జలజ, సరిత, గంగాదేవి, బాలింతలు, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఎస్ఆర్ జన్మదిన వేడుకలు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 13**ం ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మొదట ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో పి ఎస్ ఆర్ పేరున ప్రత్యేక పూజలు చేసి వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించారు అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు పేద ప్రజలకు అనునిత్యం అండగా ఉండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గొప్ప మహోన్నత వ్యక్తి అని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాడే సూర్యనారాయణ మాజీ వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి మాజీ ఎంపిటిసి తోడేటి రాజ లింగయ్య మాజీ ఉప సర్పంచ్ ఒడ్నాల శంకరయ్య మెండే మహేందర్ యాదవ్ ఎండి బాబా నలిగేటి గట్టయ్యకంసాని ఎల్లయ్య బొంగాని సత్తయ్య బూస లక్ష్మణ్ నలిగేటి గట్టయ్య తదితరులు పాల్గొన్నారుం

# ప్రగతిలో 3డి ప్లానిటోరియం అనుభవం

**-రాయికల్ ప్రగతి పాఠశాలలో -విజ్ఞానం వినోదంతో మిళితమైతేనే విద్యార్థుల్లో ఆసక్తి పుడుతుంది....**

**-పగతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలే శేఖర్ ు-చిన్నారుల కలల లోకం లోకి అడుగులు**






**రాయికల్ పట్టణం, అక్టోబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రగతి పాఠశాలలో సోమవారం నిర్వహించిన 3డి ప్లానిటోరియం విజ్ఞాన కార్యక్రమం అన్ని వయసుల విద్యార్థులను ఆకట్టుకుందిఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు నక్షత్రాలు, గ్రహాలు, గెలాక్సీల అద్భుత ప్రపంచాన్ని ప్రత్యక్షంగా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు.చిన్న తరగతుల విద్యార్థులకు సౌరమండల పరిచయం, భూమి%-%చంద్రుని కదలికలు, పగలు%-%రాత్రి మార్పు, ఋతువుల మార్పు వంటి అంశాలను సరళంగా చూపించగా,పెద్ద తరగతుల విద్యార్థులకు నక్షత్ర సమూహాలు,గెలాక్సీలు,బ్లాక్ హెూల్‌లు,అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల ప్రయాణం వంటి అధునాతన విషయాలను 3డి రూపంలో ప్రదర్శించారు.విద్యార్థులు తాము తరగతుల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో ఆసక్తి మరింత పెరిగింది.శాస్త్ర విజ్ఞానం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి కలిగించే ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల నడుమ సాగిందిఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ విజ్ఞానం వినోదంతో మిళితమైతేనే విద్యార్థుల్లో ఆసక్తి పుడుతుంది ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లో ఊహాశక్తి, ప్రశ్నించే స్వభావం, పరిశోధనా దృక్పథం పెంపొందిస్తాయి అన్నారు.కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు సక్రమ%శీ%గా పాల్గొనగా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై 3డి ప్రదర్శనను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ జయశ్రీ, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి కి సన్మానం



**మల్లాపూర్ అక్టోబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సారా రిత్విక్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించిన మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, అలాగే రిత్విక్ మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేయడంతో పాటు 2,000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల వైపు ఆసక్తితో ముందుకు రావాలని సూచించడం జరిగింది. ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు మరియు పిటి సార్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక - ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్ )** ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే" ప్రజావాణి "అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఈ రోజు 58 ప్రజావాణిలో వినతులు స్వీకరించారు.భూ సమస్యల కోసం 24,పెన్షన్ కోసం 10,ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 మొత్తం 58 వచ్చాయన్నారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించరూ. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన, వేగవంతమైన పరిష్కారం అందించడం ఈ వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అన్నారు., అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించరూ. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ, పారదర్శకతతో, సమయపాలనతో సేవలందించాలని తెలిపారు.ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటివరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ట్రైనీ ఆర్ డి ఓ.మెహమ్మద్.అహ్మద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల్ రాయికల్ కొత్తపేట్ నైట్ హాల్ట్ బస్ నడపండి

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతిపత్రం**

**రాయికల్ మాజీ మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందార్ బాబు**



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ రాయికల్ కొత్తపేట నైట్ హాల్ట్ బస్ నడపాలని రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు ఈ బస్సుకు ఇటీవల కురిసిన వర్షాలకు మూటపెల్లి కొత్తపేట మధ్యలో గల తల్లా ఓర్రె పై కట్టిన బ్రిడ్జి కొట్టుకపోవడంతో మల్లాపూర్ మండల వాసులకు రాయికల్ మండల వాసులకు బస్సు సౌకర్యం బంద్ అయిందని మహేందర్ బాబు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు ఈ బస్సు వల్ల రాత్రిపూట జగిత్యాల నుండి రాయికల్ గాని భూపతిపూర్ రామాజీపేట్ ముటపల్లి కొత్తపేట గ్రామస్తులకు రాత్రిపూట బస్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని మహేందర్ బాబు ఇచ్చిన అ వినతిపత్రం లో కోరారు తప్పనిసరి జగిత్యాల రాయికల్ కొత్తపేట బస్సును నైట్ హాల్ట్ బస్సు పునర్దించాలని ఎమ్మెల్యే ఇచ్చిన వినతిపత్రం లో కోరారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందిస్తూ నైట్ హాల్ట్ బస్సు కొరకు జగిత్యాల్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాయికల్ సింగిల్ విండో అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గన్నే రాజిరెడ్డి కిష్టంపేట సిరిపురం సత్తయ్య రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ సురకంటి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి ఇబ్బంది తీర్చాలని వినతి



**మల్లాపూర్ అక్టోబరు 14 (రిపబ్లిక్ న్యూస్)**
గత ఏడెనిమిది రోజుల నుండి మల్లాపూర్ మండలం కొత్త దామరాజుపల్లిలో త్రాగునీటితో ఇబ్బందులు పడుతున్నమని, అటు మిషన్ భగీరథ నీళ్లు రాక, ఇటు మంచినీళ్ల బావి మోటారు కాలిపోయి మంచినీటి ఎద్దడితో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలోని సమస్యల గురించి గ్రామ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని, రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండల అధికారులు వెంటనే స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని గ్రామ బిజెపి నాయకులు ఇల్లెందుల కాంతయ చారి, మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దీపావళి పురస్కరించుకొని టపాస్ ల గోదాంకు బారులు తీరి ని జనం



**అందోల్ అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం లోని జోగిపేట పట్టణంలో కటకం వారి యొక్క బాణా సంచాల గోదాంకు ఎక్కువ మొత్తంలో జనాలు రావడం జరుగుతుంది దీపావళి పురస్కరించుకొని నాలుగైదు రోజులు ఉండడంతో బైకులు కార్లు లలో వచ్చి అధిక సంఖ్యలో బాణాసంచాలను కొనుగోలు చేసుకుని వెళ్లిపోతా ఉన్నారు జోగుపేట పట్టణ కేంద్రమైన కటకం వారు నిర్వహిస్తున్న గోదాంకు రోజు రోజుకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చి దీపావళి రోజు సాయంత్రం దీపాలు పూజిస్తూ టపాసులు కాలుస్తా ఉంటారు కాబట్టి అందులో భాగంగా చిన్న పెద్దలు తేడా లేకుండా టపాసులు కొనుగోలు చేయడం జరుగుతోంది దీనికి టపాసులు కాల్చేముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికంగా ఉన్నాఅధికారులు చెప్పడం జరుగుతోంది అదే ఉద్దేశంతో దీపావళి వరలక్ష్మి పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం సాయంకాలం టైంలో టపాసులు కాల్చడం చిన్నపిల్లలని రానివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఎవరు ఇబ్బంది పడకుండా సంతోషంగా పండగ నువ్వు జరుపుకోవాలని అధికారుల విన్నపం

# రాయికల్ పట్టణంలో తాటి చెట్టు పై పిడుగు




**రాయికల్ పట్టణం, అక్టోబర్ 13,( రిపబ్లిక్ న్యూస్**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో సోమవారం రోజున సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది రామోజీపేట రోడ్డులోని గౌడ సంఘం సమీపంలో ఉన్న ఒక్క తాటి చెట్టు పై పిడుగు పడటంతో దానికి మంటలు వ్యాపించాయి, రోడ్లన్నీ జలమయం కావడంతో వ్యాపారులు ఉద్యోగులు కరెంటు లేక రాకపోకలు తీవ్ర ఆటంకం ఏర్పడింది,

# ఏపీ సమాచార శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్

అమరావతి, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ నూతన కమిషనర్‌గా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ రోజు ఉదయం విజయవాడ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని శాఖ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఇంతకు ముందు ఈ పదవిలో ఉన్న హిమాన్షు శుక్లాను ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఆ స్థానంలో తాత్కాలికంగా ప్రఖర్ జైన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ప్రభుత్వం విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.ఎస్. విశ్వనాథన్‌ను ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన విశ్వనాథన్ గతంలో అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్‌గా, నరసాపురం సబ్ కలెక్టర్‌గా, అలాగే ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా సేవలందించారు. ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన శాఖ కార్యకలాపాలు, విధుల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**"అయ్యా".....రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

# మీరిచ్చిన హామీ ఏమయిందయ్యా!!



**జగిత్యాల కలెక్టర్ బావనసాక్షిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కొత్త బస్సులు వస్తున్నాయి!!!!**

**అందులో నుండి రాయికల్ హైదరాబాద్ కడెం బస్సులు ఇస్తానని హామీ ""ఇచ్చాడు"" ""మరిచాడు"" ?**

**రాయికల్ మండల ప్రజల ఆరోపణ**




**రాయికల్ పట్టణం,అక్టోబర్ 13, ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాకు రాయికల్ హైదరాబాద్ జగిత్యాల్ కడెం రెండు బస్సులు ఇవ్వాలని కోరగా మంత్రి పొన్న ప్రభాకర్ కొత్త బస్సులు వస్తున్నాయి తప్పనిసరి రాయికల్ హైదరాబాద్ జగిత్యాల్ కడెం రెండు బస్సులు ఇస్తానని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న కొత్త బస్సులు వచ్చి 6 నెలలు అయినా పట్టించుకోవడం లేదని రాయికల్ మండల ప్రజలు ఆరోపి స్తున్నారు ఆయన ఉమ్మడి జిల్లా కరీంనగర్ వాసి అయి ఉండి కూడా బస్సు విషయంలో పొన్నాం ప్రభాకర్ మాకు మోసం చేశాడని కలగిరి గంగ రెడ్డి మరియు రాయికల్ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు రాయికల్ పట్టణానికి 90 గ్రామాల ప్రజలు వస్తూ పోతుంటారని ఇప్పటికైనా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నాం ప్రభాకర్ బస్సు విషయంలో తొందరగా ఏర్పాటు చేయాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణము నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలకు హైదరాబాద్ వెళ్లడానికి తప్పనిసరి జగిత్యాల వెళ్లి అక్కడ నుండి హైదరాబాద్ పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది నాయకులు విద్యావేత్తలు దూరప్రాంతాలైన హైదరాబాదు వెళ్లడానికి తప్పనిసరి జగిత్యాల వెళ్లి అక్కడ నుండి హైదరాబాద్ వెళ్ళవలసి వస్తుంది హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో రాత్రి బస్సు లేక జగిత్యాల వరకు వచ్చి బస్టాండ్లో పండుకునీ తెల్లవారు రాయికల్ రావాల్సి వస్తుంది లేక ప్రయివేట్ ఆటోలను ఆశ్రఇంచి 500రూపాయలు ఒక్కరు చెల్లించి రావాలిసి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కానీ పట్టించుకునే పాపాన పోలేదని ఒకప్పుడు రాయికల్ నుండి కరీంనగర్ నిజామాబాద్ హైదరాబాద్ బొంబాయి వరకు బస్సులు నడిచేది పదివేల జనాభా ఉన్నప్పుడు అన్ని బస్సులు ఉండే కానీ 25 వేల పట్టణ జనాభా పెరిగిననుండి ఉన్న బస్సులు బంద్ చేసి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం అని పెట్టి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు నష్టాలకు నేట్టిందని ఎవరిని అడగకుండా ఓటు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం బస్సు ప్రయాణం ఉచితమని మహిళలకు అనడం పూర్తి చట్ట విరుద్ధమని రాజకీయ పండితులు చెప్తున్నారు బస్సులు పెంచండి రవాణా సౌకర్యం మెరుగుపరచండి కానీ ఉన్న బస్సులు బంద్ చేసి మేము మహిళలకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులను ఉచిత ప్రయాణం అని అనడం సిగ్గుచేటు అని విద్యావేత్తలు అంటున్నారు ఇప్పటికైనా రాయికల్ నుండి హైదరాబాద్ బస్సు 11 గంటలకు బయలుదేరి హైదరాబాద్కు పొద్దున నాలుగు గంటల 30 నిమిషాలకు చేరుకొని మళ్లీ వేరే బస్సు హైదరాబాదు నుండి రాత్రి 11: 30 నిమిషాలకు బయలుదేరి రాయికల్ కు ప్రొద్దున ఐదు గంటల వరకు చేరుకునే విధంగా బస్సుల టైం ఉండాలని విద్యార్థులు తల్లిదండ్రులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు గల్ఫ్ దేశాలకు వెళ్లి కార్మికులు కు మంచి సౌకర్యం ఉంటుందని దీనిపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి అలాగే కరీంనగర్ రీజినల్ మేనేజర్ జగిత్యాల డిఎం కల్పనా మేడం బస్సులు ప్రారంభించాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

# డాక్టర్ చిత్తలూరి మణిదీప్ కు ఉత్తమ పరిశోధన పత్ర స్వర్ణ పతకం

**20 వ దక్షిణ భారత దేశ చెవి, ముక్కు, గొంతు వైద్య సదస్సులో పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ మణిదీప్**

**యువ వైద్యుల విభాగంలో ఉత్తమ పరిశోధన పత్రం**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హెూటల్ లో గత మూడు రోజులుగా జరిగిన సంయుక్త 20 వ దక్షిణ భారతదేశ,43 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి, ముక్కు, గొంతు వైద్యుల సదస్సులో నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మణిదీప్ "స్ఫినాయిడ్ సైనస్ శస్త్ర చికిత్స"లపై యువ వైద్యుల విభాగంలో సమర్పించిన పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రంగా యువ విభాగంలో బంగారు పతకానికి ఎంపిక చేశారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెవి,ముక్కు, గొంతు వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ అప్పారావు, డాక్టర్ మూర్తి, డాక్టర్ రెహమాన్, డాక్టర్ కృష్ణ కిషోర్, డాక్టర్ కుమార్ చౌదరి లు ఈ పురస్కారాన్ని డాక్టర్ మణిదీప్ కు సదస్సు ముగింపు కార్యక్రమంలో అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా డాక్టర్ మణిదీప్ ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ లు అభినందించారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దాం.

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగం రెండూ ఒకేచోట ఉంటూ భూమికి నాభిలా భకైలాసంగా విరాజిల్లుతూ నిత్య పూజలు అందుకుంటూ రాష్ట్రంలోనే రెండవ ప్రముఖ పుణ్య క్షేత్రంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమనీ, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ధి చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు.ఈ బహిరంగ సభ సుమారు 3 లక్షలకు పైగా ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. రాయలసీమ, ఉమ్మడి కర్నూలు జిల్లా, ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అనుచరులు అధిక సంఖ్యలో తరలివచ్చి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# జీ ఎస్ టీ తగ్గింపుతో ప్రజల్లో ఆనందం

**ప్రధాని మోదీ రాకతో ఊపందుకోనున్న పారిశ్రామిక ప్రగతి**

**ప్రధాని మోదీ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ ఏర్పాట్లు**

**జన సమీకరణకు" కూటమి" కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**సొంత కుటుంబాల్లోని కార్యక్రమంలా భావించి పనిచేయాలని పిలుపునిచ్చిన ప్రత్యేక పరిశీలకులు**

**జిల్లాలో ప్రధాని పర్యటనకు జన సమీకరణ ఏర్పాట్ల పై నంద్యాల లో సన్నాహక సమావేశం**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):**కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం జీ ఎస్ టీ తగ్గించడంతో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం నెలకొని ఉందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.నంద్యాల జిల్లా శ్రీశైలం క్షేత్ర సందర్శన, కర్నూలు జిల్లా నన్నూరు వద్ద భారీ బహిరంగ సభ ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో బహిరంగ సభకు జన సమీకరణ పై సన్నాహక సమావేశం సోమవారం జరిగింది.రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నేతృత్వంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తో జన సమీకరణ ఏర్పాట్లపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన సమావేశానికి పరిశీలకులుగా పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, నంద్యాల అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఆలం నరస నాయుడు హాజరయ్యారు. తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీల బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయి ఇన్చార్జిలు,నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 25,000 మందికి పైగా జన సమీకరణ కోసం నంద్యాల మున్సిపాలిటీలోని వార్డుల వారీగా,నంద్యాల మండలం, గోసుపాడు మండలాల్లోని అన్ని గ్రామాల వారీగా ప్రత్యేకంగా బస్సులు, వాహనాలు కేటాయింపు, భోజన సౌకర్యం, సభా స్థలం వద్దకు చేరిక, తిరిగి అక్కడినుండి సొంత ప్రాంతాలకు చేరవేత పై అన్ని మౌలిక సదుపాయాలతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పార్టీల నాయకుల సమన్వయంతో ప్రధాని పర్యటన ను విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో ప్రజలపై తగ్గిన భారం తో ప్రజల్లో ఆనందం నెలకొని ఉందన్నారు.జీఎస్టీ బహిరంగ సభకు కర్నూలుకు రావాలని,ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం సందర్శనకు రావాలని ప్రధానిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించడం, ప్రధాని పర్యటన ఖరారు అవడంతో ఉమ్మడి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని మంత్రి ఫరూక్ ఆశాభావం వ్యక్తం చేశారు .ప్రధాని మోదీ పర్యటన ఉమ్మడి కర్నూలు జిల్లా వాసులుగా మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు కార్యకర్తలు బాధ్యతగా కలిసికట్టుగా పనిచేసి ప్రధాని మోదీ పర్యటన బహిరంగ సభ ను విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.

నంద్యాల నుంచి భారీగా జన సమీకరణ చేపట్టి ప్రధాని పర్యటన విజయవంతం చేయాలని నియోజకవర్గ జన సమీకరణ ఏర్పాట్ల ప్రత్యేక పరిశీలకులు పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు,శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు ఆలం నరస నాయుడు లు పిలుపునిచ్చారు. సన్నాహక సమావేశంలో జన సమీకరణ పై కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి వారు ప్రసంగించారు.పట్టణంలో వార్డుల వారీగా,గ్రామాల వారీగా ఎన్ని బస్సులు, ఏ టైంలో ప్రారంభమవుతాయనే విషయంలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారని, అధికారుల క్షేత్రస్థాయి ఏర్పాట్లకు కూటమి పార్టీలోని మనమంతా నిలబడాలని సూచించారు.ప్రధాని సభకు తరలివచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రవాణా, ఆహార సదుపాయం ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎవరు పిలిచినా పిలవకపోయినా ఇది మన సొంత కుటుంబాల్లోని కార్యక్రమంగా భావించి కూటమి కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల నియోజకవర్గం నుంచి కూటమి పార్టీ నేతలు, గ్రామాలు వారిగా టార్గెట్ పెట్టుకుని జన సమీకరణ చేయాలని పేర్కొన్నారు.ప్రధాని మోదీసభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సూచించారని అందుకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా అధికార యంత్రాంగంతో కలిసి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో భాగస్వామ్యం అవ్వాలని పరిశీలకులు పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ పర్యటనకు క్షేత్రస్థాయి ప్రజల నుంచి కూడా ఊహించని స్పందన, అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందన్నారు.ప్రధాని సభకు తరలి వచ్చే మహిళలు,యువత, వృద్ధులకు తగిన విధంగా రవాణా,ఆహార ఏర్పాట్లు,రవాణా, ఆహారం, తాగునీరు వంటి సదుపాయాలు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జన సమీకరణ ఏర్పాట్లపై కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు ప్రసంగించారు. నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన ప్రధాని మోదీ పర్యటన సభ విజయవంతం కోసం సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రారావు, ఏవిఆర్ ప్రసాద్, మార్కుఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు,బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, కశెట్టి కృష్ణమూర్తి,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మనీయార్ ఖలీల్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి,కూటమి పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

### శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా

# ప్రమాణ స్వీకారం చేసిన జిల్లెళ్ళ శ్రీదేవి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలుగా జిల్లెల్ల శ్రీదేవి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అసిస్టెంట్ కమిషనర్ మరియు శ్రీశైల దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ధర్మకర్తల మండలి చైర్మన్ పి రమేష్ నాయుడు మరియు కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లెల్ల శ్రీదేవితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వి పార్థసారథి ముఖ్య అతిథులుగా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లెల్ల శ్రీదేవి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పాలకమండలి సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కూటం ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలియజేసారు. శ్రీశైలం దేవస్థాన అభివృద్ధికి స్వామివారి సేవలో నిరంతరం కృషి చేస్తానని అని తెలిపారు. అనంతరం ధర్మకర్తలి మండలి చైర్మన్ తో పాటు సభ్యులందరికీ శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు,ప్రసాదాలు మరియు జ్ఞాపికలు అందజేశారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

**చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పి.రమేష్ నాయుడు.**



**నంద్యాల బ్యూరో, శ్రీశైలం, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**శ్రీశైల దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ధర్మకర్తలమండలిని నియామకం చేసింది. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం జీ.ఓ. ఆర్‌టినెం. 1237, తేది: 10.10.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.తదనుగుణంగా దేవదాయశాఖ కమిషనర్ వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి నూతన ధర్మకర్తల మండలి చేత ఈ రోజు (13.10.2025) ఉదయం అసిస్టెంట్ కమిషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి ఇ. చంద్రశేఖరరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ఆదోని నియోజకవర్గ శాసనసభ్యులు డా. వి. పార్థసారధి విచ్చేశారు. చంద్రవతి కల్యాణమండపంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమములో నియామకం కాబడిన అధ్యక్షులను మరియు సభ్యులను దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు.అనంతరం అధ్యక్షులుగా నియామకం కాబడిన పి. రమేష్‌నాయుడు ముందుగా ప్రమాణస్వీకారం చేశారు. తరువాత సభ్యులు వరుసగా, ఏ.వి. రమణ, బి. రవణమ్మ, జి. లక్ష్మీశ్వరి, కె. కాంతివర్ధిని, ఎస్. పిచ్చయ్య, జె. రేఖాగౌడ్, ఎ. అనిల్‌కుమార్, డి. వెంకటేశ్వర్లు, బి. వెంకటసుబ్బారావు, సి.హెచ్. కాశీనాథ్, యం. మురళీధర్, యు. సుబ్బలక్ష్మీ, పి.యు. శివమ్మ, జి.శ్రీదేవివారి చేత అసిస్టెంట్ కమీషనర్ మరియు సహాయ కార్యనిర్వహణాధికారి వారు ప్రమాణ స్వీకారం చేయించారు.కాగా ధర్మకర్తలమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన పలువురు సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేశారు.అనంతరం సభ్యులందరికీ వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపిక అందజేయబడ్డాయి. ఈ సత్కార కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.కార్యక్రమములో పలువరు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పబ్బతి చిన్మయి శ్రేయ అంతర్జాతీయంగా

# మరిన్ని విజయాలు సాధించాలి

**-రాష్ట్రమంత్రి ఎన్ఎండి ఫరూఖ్.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):**ఏషియన్ గేమ్స్ ఫెన్సింగ్ క్రీడలో చెత్తాచాటిన నంద్యాలకు చెందిన క్రీడాకారిని పబ్బతి చిన్మయ శ్రేయ అంతర్జాతీయంగా మరిన్ని విజయాలు సాధించి నంద్యాల కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటాలని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ఆకాంక్షించారు. సోమవారం పట్టణంలోని పద్మావతి నగర్ లో గల ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు బిల్డర్ పబ్బతి వేణుగోపాల్ స్వగృహానికి రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు విచ్చేసి ఫెన్సింగ్ క్రీడాకారిని పబ్బతి చిన్మయి శ్రేయ ను అభినందించారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ పబ్బతి చిన్మయి శ్రేయ ను ఫెన్సింగ్ క్రీడా మరియు కోచింగ్ ఎక్కడ తీసుకున్నారని వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెన్సిల్ క్రీడలో నంద్యాల జిల్లా కీర్తిని అంతర్జాతీయంగా మారుమోగేలా చేసావని ఆయన చిన్మయిని ప్రత్యేకంగా అభినందించి, శాలువ తో సత్కరించారు. అనంతరం పబ్బతి వేణుగోపాల్,అడ్వకేట్ అపర్ణ దంపతులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను, శాప్ చైర్మన్ రవి నాయుడును,టిడిపి నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ లను సత్కరించారు.



# మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన పరిటాల శ్రీరామ్



**శ్రీ సత్య సాయి ధర్మవరం, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ని కలిశారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మంత్రితో శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇరువురు నేతలు పలు అంశాల గురించి చర్చించారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత మంత్రి కుటుంబసభ్యులు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# బోథ్ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం

- భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి.

స్థానిక సంస్థల ఓటమి భయంతోనే కట్టుకథలు అల్లుతున్న బోథ్ శాసనసభ్యులు.

చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే కోటాలో ఇందిరమ్మ ఇల్లు ఎందుకు ఇవ్వలేదు..??

బోథ్ సుందరీకరణ-సెంట్రల్ లైటింగ్ కి అప్పటి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనుమతి.

రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, గ్రంథాలయం తెచ్చే బాధ్యత మాదే .



**బోత్ 13 అక్టోబర్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
బోత్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బోథ్ ప్రజలను మభ్యపెట్టి, లేనిది ఉన్నట్టుగా కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే పనిలో బోత్ నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు.గత పది సంవత్సరాల కాలంలో బోథ్ అభివృద్ధిని తిరోగమనంలోకి తీసుకుపోయిన బీఆర్ఎస్ నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా బోథ్ అభివృద్ధిపై హామీలు ఇవ్వడం హాస్యాస్పదమని ఆనాడు అధికారం చేతిలో ఉన్న రెవెన్యూ డివిజన్ ఇవ్వకుండా, డిగ్రీ కాలేజ్ ను తరలించి, గ్రంథాల ఏర్పాటును మరిచి, మండల తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన నిధులను మంజూరు కాకుండా అడ్డుకున్నది ఎవరో బిఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.బోథ్ ఎక్స్ రోడ్ నుండి బోథ్ పట్టణమునకు వరకు రోడ్డు అభివృద్ధి, కుచులాపూర్ వెంకటేశ్వర ఆలయం నుండి బోథ్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, బోథ్ సుందరీకరణ కోసం గత జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, దాని ఆధారంగా ఇప్పుడు బోథ్ శాసనసభ్యులు నేనే తెచ్చాను అన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని, 18 కోట్ల నిధులు కాదు కానీ బోథ్ పట్టణానికి కనీసం తన కోటాలో 18 ఇండ్లు కూడా ఇవ్వలేదని ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు.బోథ్ అంబేద్కర్ సెంటర్ నుండి పోచమ్మ గల్లీ బ్రిడ్జి వరకు, న్యూ కాలని నుండి మైసమ్మ గల్లి మర్లపల్లి రోడ్ వరకు, పట్టణ ప్రధాన వీధులలో మరమ్మత్తులు, సాయి నగర్ కి ప్రత్యేక నిధులు ఇవ్వాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి గారిని కోరడం జరిగిందని, దానికి సంబంధించి ప్రతిపాదనలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి గారికి అందించడం జరిగింది అని తెలిపారు.సమీప భవిష్యత్తులో బోథ్ పెండింగ్లో ఉన్న సమస్యలతో పాటు, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత పక్కా భవనాలు నిర్మిస్తామని, రాబోవు ఐదు సంవత్సరాలలో రైతులందరికీ పోలంబాటలో భాగంగా అన్ని పానాధులను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు ప్రజా పాలనకు మద్దతు తెలిపి బోథ్ అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల. చంటి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రర్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, వోటర్ కార్ రాజశేఖర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుద్దుల. అరుణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు షేక్ షాకీర్, అబ్దుల్ హసీబ్,కౌసర్, కురుమే.గంగారాం,పలు వురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు కు ఇసుక కొరత లేకుండా చూడాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తానికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎం డి సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# కల్తీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం పై నిరసన

## ఎక్సైజ్ సిఐ కి వినతి పత్రం అందజేసిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి





**గుత్తి అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణం రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నకిలీ మద్యానికి వ్యతిరేకంగా సోమవారం తలపెట్టిన శాంతియుత నిరసన గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గుత్తి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుత్తి పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి గంగరాజు యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు. గుత్తి ఎక్సైజ్ సిఐ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కల్తీ మద్యం తాండవం చేస్తోంది. త్రాగితే అనారోగ్యం లేదా మరణం. పేద, మధ్య తరగతి వారు త్రాగే తక్కువ ధర మద్యమే అధిక శాతం కూటమి నాయకులు అండదండలతో నకిలీ తయారైంది. కూటమి ప్రభుత్వం కేవలం ప్రజల నుండి ఆదాయాన్ని ఆశిస్తుందే తప్పా ప్రజల ప్రాణాలను గురించి ఆలోచించడం లేదు. నాణ్యమైన మద్యం అందించి, సంక్షేమ పథకాలను అందిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం. ప్రజలు ప్రస్తుతం సంక్షేమ పథకాల గురించి కాకుండా కేవలం నకిలీ మద్యం అందించి తమ భర్తల, తమ భర్తలను పోగొట్టుకున్న కుటుంబ పోషణ కష్టమై వారు వీధిన పడుతున్నారు అలాంటి వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ చైర్మన్ వన్నూర్ బి ఎంపీపీ గండ్లపాటి విశాలాక్షి మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు వరలక్ష్మీ యాదవ్ మాజీ కన్వీనర్లు హుసేన్ పిరా గోవర్ధన్ రెడ్డి, మరియు జిల్లా మహిళ నాయకురాలు డా.శాంతిప్రియ,తోట శ్రీదేవి టౌన్ మహిళ కన్వీనర్ హేమలత రెడ్డి రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు మైనుద్దీన్,సీవీ రంగారెడ్డి గురుప్రసాద్ యాదవ్,సుభాష్ రెడ్డి వైపి బాబు రంగస్వామి రాజశేఖర్ రెడ్డి వై ఎండి ఫాయాజ్
ఆంధ్ర రాష్ట్ర%శీ% వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పెద్దల సహకారంతో కల్తీ మద్యం ప్రతి వైన్ షాపులో పుష్కలంగా లభిస్తుందని దాన్ని సేవించిన ప్రజలు అనారోగ్యంతో, మృత్యువాత పడుతున్నారు.అన్ని ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారని.కల్తీ మద్యమును అరికట్టే విధంగా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది,రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం తయారీలో సూత్రదారులు,పాత్రదారులను వెంటనే అరెస్ట్ చేయాలని నిరసన తెలుపుతూ గుత్తి పట్టణంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం,వరదరాజులు,కేవ్ రమణ,నరేష్,దస్తగిరి,హమ్మలి రామాంజి,రమేష్ రెడ్డి, సర్పంచులు ధర్మపురం చంద్ర, బసాపల్లి రమేష్ బాబు నాయుడు,మమిడూర్ రామాంజనేయులులక్ష్మి కాంత్ రెడ్డి రాజేంద్రప్రసాద్ సురేష్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ ఈరన్న గౌడ్,లలేష్, మహిళా నాయకురాలు లావణ్య రెడ్డి భాగ్యలక్ష్మి సుజాత వెంకటలక్ష్మి లక్ష్మీదేవి కరిష్మా సుగుణ విజయలక్ష్మి రూరల్ మరియు అర్బన్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు

# జోగిపేట నుండి మెదక్ వెళ్లే రహదారి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి



**ఆందోల్ అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం అన్నా సాగర్ గ్రామం నుంచి మొదలు పెడితే చాముండేశ్వరి టెంపుల్ వరకు అది జోగిపేట్ నుండి మెదక్ వెళ్లే దారి అది ఏ అధికారికి గానీ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ఎంపీలు ఉన్నత అధికారులు ఎప్పుడూ నిరంతరం సంగారెడ్డి నుంచి జోగిపేట మీదుగా ఏడుపాయలు మెదక్ వెళుతూ ఉంటారు కానీ వెళుతున్న సమయంలో రోడ్లు వాటి పరిస్థితి చూస్తే బండి పోతూ పోతూ ఎక్కడ పడిపోతుందో తెలియని పరిస్థితుల్లో రోడ్లు గుంతల మయంలో ఉన్నా కూడా కనీసం అటువైపు చూడకుండా ఇక్కడ ఆందోల్ నియోజకవర్గం సంబంధించిన దామోదర్ రాజనర్సింహ కానీ అవతల మైనంపల్లి రోహిత్ కానీ వీరిద్దరికీ ప్రజల అవస్థలు ఆ రోడ్లపై వెళ్తున్నటువంటి ప్రజల యొక్క ఇబ్బందులు కనీసము వాళ్ళ కంటికి కనబడదం లేదా అని చాలా ఆశ్చర్యకరంగా కనబడతా ఉన్నది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే రోడ్ల పరిస్థితి వాళ్ళ యొక్క ప్రయాణం సురక్షితంగా గమ్యానికి చేరే విధంగా ఉండాలి ప్రజల సురక్షితం మాత్రం వారు ఏవైతేది ఏమి అనే విధంగా వారి యొక్క ఆలోచన విధానం ఉన్నట్లు కనబడుతోంది

# జీఎస్టీ 2.0 తో స్వర్ణాంధ్ర దిశగా వేగంగా విజయవాడ







డా. జి.లక్ష్మీశ (జిల్లా కలెక్టర్)
ఎస్.ఇలక్కియా (జాయింట్ కలెక్టర్)
ధ్యానచంద్ర హెచ్ఎం (వీఎంసీ కమిషనర్)
ఎస్. ప్రశాంత్ కుమార్ (జీఎస్టీ జాయింట్ కమిషనర్)తదితర అధికారులు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)**
జీఎస్టీ 2.0 %-% అభివృద్ధి కి చోదక శక్తి
జీఎస్టీ సంస్కరణలు %మోడీజ% రంగానికి ప్రోత్సాహకం గా నిలుస్తున్నాయి.
సేవారంగ అభివృద్ధికి జిల్లాలో 67% వాటాతో భారీ లాభాలు.
డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి %ఁ% సంక్షేమం సమపాళ్లలో అందుతోంది.
గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్
స్థలం: పున్నమిఘాట్, విజయవాడ
తేదీలు: అక్టోబర్ 13 %- 19, 2025

**ఆకర్షణలు:**
రోజువారీ లక్కీ డ్రాలు, మెగా డ్రా
ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు
ఫుడ్ స్టాల్స్, ఫన్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు
జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలకు లాభాలు
ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు: 28% ? 18%
నిత్యావసర వస్తువులు (సబ్బులు, టూత్‌పేస్ట్, వంట నూనె): 18% ? 5%
బీమా, ఆరోగ్య పాలసీలు: 18% ? 0%
ప్రతికుటుంబం ఆదా: నెలకు ?6,000 %- ?12,000
%రాష్ట్ర స్థాయిలో ఆదా: దాదాపు ?8,000 కోట్లు
ఎంపీ కేశినేని శివనాథ్ అభిప్రాయం: "వికసిత్ భారత్ దిశగా ప్రజల భాగస్వామ్యం అవసరం. జీఎస్టీ 2.0 వల్ల సాధారణ ప్రజలకు అధిక ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఈ షాపింగ్ ఫెస్టివల్ ద్వారా ప్రజలు ఆ ప్రయోజనాలను అనుభవించాలి."
పాల్గొన్న ప్రముఖులు:

# కసాపురం దేవస్థానాన్ని మా హయాంలో కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తాం





## గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, అక్టోబర్ 13( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తమ హయాంలో గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి కసాపురం గ్రామ ప్రజలు, పెద్దలతో సోమవారం ఆలయ ప్రాకారం లోపల స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ మేడిరాజు విజయరాజుతో కలిసి సమావేశం నిర్వహించారు. కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రధాన రాజగోపురం మినహా ఇతర నాలుగు గోపురాలు నిర్మించి దాదాపు 20 సంవత్సరాలు పైగా కావస్తోంది. వీటిపై నేటికీ కలశ ప్రతిష్ట చేయని విషయం అందరికీ తెలిసిందే. ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓగా మేడిపల్లి విజయరాజు బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఆలయ అభివృద్ధి దృష్ట్యా కసాపురం గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం శ్రీశ్రీశ్రీ జగద్గురు చిన్న జీయర్ స్వామి వారిని సంప్రదించి ఆయన సూచనల మేరకు దాతల సహకారంతో ఈ నెల 29, 30,31 తేదీల్లో కన్నుల పండువుగా కలశ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించి ఇందులో భాగంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన సుప్రసిద్ధ ఆంజనేయ స్వామి దేవస్థానాలలో కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రప్రథమంగా నిలుస్తుందన్నారు. ఈ ఆలయాన్ని దర్శించుకునేందుకు ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి కూడా వేలాదిగా శ్రావణమాసం, కార్తీక మాసాల్లోనే కాకుండా విడిదినాల్లో కూడా భక్తులు దర్శించుకునేందుకు వస్తుంటారన్నారు. ఇదివరకు ఉన్న ఆలయ రూపురేఖలను పూర్తిగా మార్చివేసి కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆలయం ముందున్న షాపులను తొలగిస్తామని చెప్పినప్పుడు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తున్నారని కొనియాడారు. అలాగే ఆలయంలో మాడవీధులను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 29, 30, 31 తేదీల్లో అంగరంగ వైభవంగా కలశ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. మూడు రోజులపాటు జరిగే ఈ కలశ ప్రతిష్ట కార్యక్రమంలో కసాపురం గ్రామ ప్రజలు, ప్రతి కుటుంబం నుండి వారి బంధుమిత్రుల కలయికతో ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, గుంతకల్లు టిడిపి పట్టణ మాజీ కన్వీనర్ బండారు ఆనంద్, సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,ఆలయ ఏఈఓ ఓంకారేశ్వరుడు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# కుప్పంలో దళిత ఆటో డ్రైవర్ మీద ఉన్మాదుల దాడి

## వీరి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అంటున్న బాధితుడు ఆటో డ్రైవర్ ప్రకాష్







**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13** ప్రభుత్వ హాస్పిటల్ నుండి విజలాపురం బైపాస్ రోడ్డు కుప్పం లో జరిగిన హెూసన్నా మినిస్ట్రీ ఆరాధనలో ప్రసారానికి వెళుతున్న ఆటో డ్రైవర్ ప్రకాష్ మీద ఉన్మాదులు దాడికి పాల్పడ్డారు ఆయన ఒక్క దళిత కుటుంబం మాల కుటుంబానికి చెందిన వ్యక్తి ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తూ ఆయన ప్రచారం కొరకు ఆటో వెళుతుండగా ఉన్మాదుల అడ్డుకుంటూ ఆయన్ని కొట్టుకుంటూ కులం పేరుతో దూషిస్తూ నిరుపేద అయిన కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థ ఆయనకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి న్యాయం చేయాలని బాధితుడు ప్రకాష్ కోరుకుంటున్నాడు వీరి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ప్రకాష్ కుటుంబ సభ్యులు మరియు దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి అటుచెట్కన పక్షాన దళిత సంఘాలు మరియు అఖిలపక్ష పార్టీలు నిరసనలకు దిగుతాం అంటూ బాధ్యత కుటుంబ సభ్యులు తెలియజేశారు

# విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడం స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యం

## జిల్లా కార్యదర్శి, నాగచంద్ర బరీదు

**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):** కె ఎస్ ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో కేంద్ర వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యదర్శి నాగచంద్ర బరీదు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు విద్య, ఉపాధి, మానసిక శారీరక ఆరోగ్యానికి సంబంధించి పలు రకాల సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి నాగచంద్ర బరీదు మాట్లాడుతూ ఉన్నత విద్యలో స్కౌట్స్ యొక్క ప్రాధాన్యత, సమాజం పట్ల విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన బాధ్యతలు, దేశ సాంస్కృతి, సంప్రదాయాలు యొక్క గొప్పతనం, స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. వీటి ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథం అంకితభావం సమాజం పట్ల గౌరవం పెంపొందించు కోవడమే కాకుండా ఆత్మ రక్షణ, స్వీయ సంరక్షణ కూడా అవలంబించుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని




అన్వేషించుకోవడానికి ఒక వేదిక ద్వారా హిందుస్తాన్ స్కౌట్ అండ్ గైడ్స్ వారి భవిష్యత్తును బలమైన పునాదిగా నిర్మించడంలో వారికి సహాయాన్నందిస్తుందన్నారు. అనంతరం వారికి అవసరమైన జీవిత నైపుణ్యాలను అందిస్తూ.. సమాజం పట్ల బాధ్యతాయుత భావాన్ని పెంపొందించే దిశగా విద్యార్థులను అభివృద్ధి చెందిన వ్యక్తులుగా మారడానికి ప్రోత్సహిస్తుందన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో సమగ్ర విద్య, అనుభవపూర్వక అభ్యాసం రాబోయే తరాలకు సృజనాత్మక నైపుణ్యాలను విద్యార్థులకు అందజేసే దిశగా హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి సంస్థలు రూపొందించడంలో అమూల్యమైన వన్నారు. కార్యక్రమంలో కె ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల సిబ్బంది, హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సిబ్బంది





పాల్గొని విద్యార్థులకు సేవా కార్యక్రమాలు, స్కౌట్స్ ఉపయోగాలు తెలియజేశారు. ప్రిన్సిపల్ ఎస్.ఎం.డి షఫీ, వైస్ ప్రిన్సిపల్ ఎస్. లక్ష్మీ రంగయ్య, జె ఎస్. ప్రవీణ్ ఐక్యుఏసి కోఆర్డినేటర్,బి లక్ష్మయ్య తెలుగు లెక్చరర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం అరికట్టాలంటూ కధం తొక్కిన వైసీపీ శ్రేణులు...

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13:** కేంద్ర వైయస్సార్సీపి కార్యాలయం పిలుపుమేరకు రాష్ట్రంలో కల్తీ మద్యం అరికట్టాలని కుప్పం ఎక్సేంజ్ సిఐ నాగరాజుకు వినతి పత్రం సమర్పించిన చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ ఈకార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం లోని వివిధ హెూదా కలిగిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని మోడీ రాకతో కర్నూలుకు దేశ వ్యాప్తంగా గుర్తింపు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి టీజీ భరత్

### సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ సభపై కర్నూలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం

**కర్నూలు ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలుకు వస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అందరి చూపు కర్నూలుపై ఉంటుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్ నగరంలోని ఎం.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాగేశ్వర రావు యాదవ్, జనసేన నాయకుడు అర్షద్, బీజేపీ నాయకుడు సూర్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం అవుతుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. సభకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పేదలకు లాభం కలుగుతుందని చెప్పారు. కర్నూలు జిల్లాను ఇండస్ట్రియల్ హబ్ గా
చేస్తున్నామని చెప్పారు. ప్రధాని రాకతో కర్నూలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నారు. పెట్టుబడిదారులు



ఇక్కడికి తరలివస్తారని అన్నారు. ఇందుకు నాయకులు అందరూ సహకరించాలని.. సభను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.
అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని చెప్పారు. 16వ తేదీన జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇంట్లో పండుగ అనుకొని ప్రతి ఒక్కరూ సభకు తరలి రావాలని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వంలో కర్నూలుకు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పరిశ్రమలు వస్తాయని తెలిపారు. యువత ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా ఇక్కడే ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ జీఎస్టీ సభకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రధాని రాక ఏర్పాట్లను పరిశీలించి మంత్రి భరత్

కర్నూల్, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్)** టూరిజం కారిడార్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. అనంతపూర్, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కానుందని చెప్పారు. ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. నాటి రాజధాని కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని చెప్పారు. కర్నూలుకి మోదీ వరం ఇస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చాలా మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ కోరారు. ప్రధాని మోదీ రాక కోసం కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కడపలో మహానాడు.. అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు సక్సెస్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా కూటమి ప్రభుత్వం మార్చనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమాంతర అభివృద్ధి జరగాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వివరించారు. కూటమి సర్కారు అన్ని జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరంతా ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించారు. 16న ప్రధాని పర్యటించే ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు.

# పోలీస్ శాఖను మూసేయడమే మేలు..

## ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు



అమరావతి, **అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్):** తిరుమల పరకామణి కేసు విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోలీసుల పనితీరుపై హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఏకంగా రాష్ట్ర పోలీస్ శాఖను మూసివేయడమే మేలని సంచలన వ్యాఖ్యలు చేసింది.పరకామణిలో జరిగిన అవకతవకలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సెప్టెంబర్ 19న ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇంతవరకు ఆ పని పూర్తి చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. దీనిపై సీఐడీ ఇచ్చిన వివరణపై మరింత అసహనం వ్యక్తం చేసింది. సీఐడీలో ఐజీ స్థాయి అధికారి పోస్టు ఖాళీగా ఉందని, అందుకే ఆదేశాలు అమలు చేయలేకపోయామని చెప్పడంపై తీవ్రంగా స్పందించింది."ఒక పోస్టు లేదనే కారణంతో కోర్టు ఉత్తర్వులను పక్కన పెడతారా? డీజీపీ, మొత్తం పోలీస్ శాఖ నిద్రపోతోందా? ఇదేనా మీరు పనిచేసే విధానం?" అని ఉన్నత న్యాయస్థానం పోలీసులను సూటిగా ప్రశ్నించింది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను తారుమారు చేసేందుకే ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేసింది.తక్షణమే ఐజీ స్థాయి అధికారిని నియమించి, తమ నిబద్ధతను చాటుకోవాలని పోలీస్ శాఖకు హైకోర్టు సూచించింది. పరకామణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేసి, తమ ముందు హాజరుపరచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

# గ్రామంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నారు

## వారి నుంచి మాకు ప్రాణ హాని ఉంది... రక్షణ కల్పించండి - జిల్లా ఎస్పీని కోరిన మన్నీల గ్రామ ప్రజలు





**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):** అరాచక శక్తుల చేతులలో హత్యలు, మానభంగాలకు గురవుతూ ఎన్నో సంవత్సరాలుగా మన్నీల గ్రామంలో నలిగిపోతున్నామని మన్నీల గ్రామ ప్రజలు సోమవారం జిల్లా ఎస్.పి. జగదీష్ ఐ ఏ ఎస్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతపురం రూరల్ మండల పరిధిలోని మన్నీల గ్రామస్తులపై ముష్టరుకు చెందినటువంటి బాలచంద్ర అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా ఊర్లో రౌడీయిజం చెలాయిస్తూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎవరైతే వాళ్లకి ఎదురు మాట్లాడతారో వాళ్ల మీద భౌతిక దాడులు చేయడం, బహిరంగంగా చంపడం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా ... కొన్ని రోజుల క్రితం మన్నీల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ తన కూతురి వివాహం నిశ్చయమైంది. ఈ నెల 12వ తారీఖున వివాహం జరగవలసిన ఉంది అయితే ఆ వివాహం జరగకుండా పెళ్లి కుమారుడికి ఫోన్ చేసి నువ్వు చేసుకునే అమ్మాయిని ప్రేమించానని, ఆమె నాతో ఉన్న ఫోటోలు, వీడియోలు నా దగ్గర ఉన్నాయని ఆమెను పెళ్లి చేసుకోవద్దని బాలచంద్ర అనే వ్యక్తి పెళ్లిని నిలిపివేయడం జరిగింది. బాలచంద్రకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్న సంగతి మరిచి ఒక పెళ్లి కావలసిన అమ్మాయి పట్ల నీచంగా ప్రవర్తిస్తున్నాడు. ముష్టూరు గ్రామం బోయ సామాజిక వర్గానికి చెందిన బాలచంద్ర నిత్య ఆకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని గ్రామస్తులు జిల్లా ఎస్పీకి మొరపెట్టుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడడానికి వెళ్తే పెళ్లికూతురు తల్లి లక్ష్మీదేవి మీద దాడి చేసి ఆమె చేతిని విరగగొట్టడం జరిగింది. ఎవరైతే ప్రశ్నిస్తారో వాళ్ళ మీద దాడులు చేయడం వాళ్ళని భయభ్రాంతులకు గురి చేయడం వారి నైజం. గ్రామ ప్రజలంతా ఏకమై జిల్లా ఎస్పీకి అలాగే డిఎస్పికి కలిసి రౌడీ మూకల మీద చర్యలు తీసుకొని గ్రామ బహిష్కరణ చేసి ప్రజలను కాపాడి తమకు న్యాయం చేయాలని కోరుకున్నారు. గ్రామంలో ఈ నెల 12వ తేదీ జరగవలసినటువంటి పెళ్లిని ఈశ్వరయ్య కుమారుడు బాలచంద్ర పెళ్లికుమారునికి ఫోన్ చేసి నేను నువ్వు చేసుకునే అమ్మాయిని ప్రేమించాను కావాలంటే చూడు అని ఫేక్ ఫోటోలు పెట్టాడు. నేను ప్రేమించినటువంటి అమ్మాయిని నువ్వు పెళ్లి చేసుకుంటే నిన్ను ఆ అమ్మాయిని చంపుతానని ఫోన్ చేసి బెదిరించడం జరిగింది.వీరు చేసినటువంటి దుర్మార్గానికి పెళ్లి కూడా ఆగిపోయింది. ఇలా చేశాడని అమ్మాయి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బాలచంద్ర వారి కుటుంబ సభ్యులందరూ కలిసి పెళ్లికూతురు తల్లి పై దాడి చేశారు. చుట్టుపక్కల ఉన్న వారు అడ్డుకున్నారు. అయితే ఇటుకలపల్లి ఎస్సై, డిఎస్పి ఈ నెల 12వ తేదీ మన్నీల గ్రామానికి రావడం జరిగింది. గ్రామ ప్రజలు బాలచంద్ర వారి కుటుంబ సభ్యులు చేసే ఆగడాలను ఆకృత్యాలను వారికి వివరించారు. గ్రామంలో ఉన్న ఒక వ్యక్తి పెళ్లికూతురుపై జరిగిన అన్యాయాన్ని ఎస్ఐ కి వివరిస్తుంటే ... ఆ ఎస్సై నువ్వు నాకు ఆవు పులి కథ చెప్పద్దంటూ ... జన సమూహంలో ఎస్సై ఆ వ్యక్తిని హేళన చేయడంతో ఈ సమస్య పట్ల ఆ ఎస్సై కు ఉన్న నిర్లక్ష్యం వైఖరి ఏంటో క్షుణ్ణంగా అర్థమయింది. ఆ ఎస్సై ఒక మహిళా కుటుంబం పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించాడు. అయితే పోలీసులపై నమ్మకం పోయిందన్నట్లు అర్థమైంది. గ్రామంలో మహిళలను ఎంతో మందిని వాడుకొని బెదిరించి హత్య చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.పోలీసులు అతనిపై దృష్టి పెట్టి విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని మహిళా కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాక గ్రామంలోని రైతుల పంట పొలాలలో ఉన్న మోటర్ స్టార్టర్ పెట్టెలను, కేబుల్ వైర్లను దొంగతనం చేసి భౌతిక దాడులు చేసి హత్య చేసిన సంఘటనలు ఉన్నాయి. దోపిడి దొంగతనాలే కాక పంట పొలాలలో ఉన్న ఒంటరి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడి హత్య చేసిన సంఘటనలు పోలీసులు వెలికి తీయాలి. అలాంటి నరహంతకులు, మానవ మృగాలను గ్రామం నుంచి వెలవేసి ప్రజలను కాపాడాలని ఆ గ్రామ ప్రజలు జిల్లా ఎస్పిని వేడుకుంటున్నారు. వారిని అలాగే వదిలేస్తే హత్యలు, మానభంగాలు చేసే ప్రమాదం ఉంది. జిల్లా ఎస్పీ చొరవచూపి అలాంటి నరరూప రాక్షసులకు శిక్ష పడేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేశారు. పోలీసులు నిర్లక్ష్యం వల్ల గతంలో కందుకూరులో ఒక హత్య జరిగింది. జిల్లా ఎస్పీ చొరవచూపి విచారణ చేపట్టి మరో కందుకూరు లాగా జరగకుండా చూడాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నగిరి ఆదిశేషు,, అల్లు షేక్షావలి నాయుడు అల్లు రామాంజనేయులు,, వర్గ ప్రసాదు,, రామాంజనేయులు,,అన్నగిరి శంకరయ్య,, నాగమణి,, లక్ష్మీదేవి,, నాగలక్ష్మి,, వంద మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు